ప్రెసిడెంటు
అ స్లా
హెర్ ఆయిల్స్
ఉపయోగించుము:
అది శేషమును అభివృద్ధి చేయుట గాక; పెదవు రండ్లు పిటిరి చల్లదనమును యివ్వగలదు.
రతోడ్ ట్రేడింగ్ కంపెనీ
మాన్యుఫాక్చరింగ్ పెర్ఫ్యూమర్స్:
21: తుంబింగం సిరి. నాకాడుపేట – మదరాసు.

ఆంధ్రపత్రిక.

316829

The Andhra Patrika, Madras. } Regd No. 1118. Vol. 34 No. 50 WEDNESDAY 28th May 1947 వెల ఒకఅణా { Founder: K. Nageswara Rao

ఈ త్రిమ్ముమైనదగును! జాగ్రత్త!!
విస్వ పెట్టెలు
మంచికమిమునలో ఆస్టాండర్డ్ మరియు ఇతర బ్రాండు నిస్వపెట్టెలు చౌక రేట్లలో దొరకును. కొలది పెట్టెలు మాత్రమే ఖాళీగా వున్నవి. వివరములకు
STANDARD MATCH INDUSTRIES LTD., MYSORE

"మే 16 వ తేదీ పథకాన్ని అనుసరించి ఏర్పడే భారతదేశానికే అధికారం అప్పగించాలి"

బ్రిటిష్‌ప్రభుత్వానికి గాంధిజీ హెచ్చరిక

దేశాన్ని విభజించేపని బ్రిటన్‌ది కాదని మహాత్ముని విస్పష్ట ప్రకటన

న్యూఢిల్లీ, మే 26: గాంధిమహాత్ముడు నేటి ప్రార్థన సమావేశంలో ఉపన్యసిస్తూ, దేశభక్తుడైన ప్రతివాడూ ఎంతటి దారుణమైన హింసాకాండ వైనప్పటికీ సాహసంతో ఎదుర్కొనవలెననీ, అందులో బ్రిటిషుప్రభుత్వం దీనికి తప్పకుండా తాళుకోవాలనీ, దేశంలో యెంతటి తీవ్రమైన హింసాదౌర్జన్యాలు చెలరేగినప్పటికీ లొంగిపోకుండా, గత సంవత్సరం మే 14 న తేదీన అమాత్య త్రయం ప్రకటించిన డాక్యుమెంటు ప్రకారం వారు భారతదేశాన్ని వదిలిపెట్టి పోవలెననీ హెచ్చరించాడు.

"ఈ వరకే హింసలో అలసిసొలసి అవసానదశకు వచ్చిన ప్రపంచానికి స్వతంత్ర భారతదేశం మరో హింసాకాండ గావదని ఆశిస్తున్నాను."

మన భవిష్యత్తును గురించి బ్రిటిషు ప్రభుత్వంయొక్క ఉద్దేశ్యం ఏమిటో తెలుసుకోవాలని లండన్, కేసి నిరీక్షించడం, భారతీయుల ఆత్మగౌరవానికి తగదని తాను నిన్న చెప్పిన మాటలను జ్ఞప్తికి తెచ్చి గాంధీజీ ఇలా అన్నాడు:—"మనకు స్వాతంత్ర్యం ఇవ్వవలసింది బ్రిటిషువారుకాదు. స్వాతంత్ర్యం ఇవ్వడమా ఇవ్వకపోవడమా అన్నది వారిచేతుల్లోలేదు. వారు చేయగలిగిందల్లా మన సెత్తిమీదనుంచి దిగడంమాత్రమే. దిగిపోతామని వారు ఎలాగూ మాట ఇచ్చి ఉన్నారు. ఆ వాగ్దానాన్ని ఎలా ఎప్పుడు నెల్లింపచేసుకోవాలి అన్నది పూర్తిగా మనచేతుల్లోనే ఉన్నది. మన మీదనిఎలా నెరవేర్చుకోవాలో నేను మీకు చెబుతానని నొక్కి ఒకసారి వాగ్దానం చేశాను.

భారతదేశంలో బ్రిటిషువారు అధికారం చలాయిస్తున్నంతవరకూ మనం నిలకడగా ఏ విషయాన్నిగురించీ ఆలోచించలేనని నా అభిప్రాయం. భారతదేశము యొక్క పటాన్ని మార్చివేయడం బ్రిటిషు ప్రభుత్వం చేయవలసినపనికాదు. పిల్లైనంత బాధీగా ఒదుగుదుగులు లేకుండా తమ్ము తాము భారతదేశంనుంచి ఉపసం

2 వ పేజీ చూడుడు

గత ఆదివారంనాడు గాంధిజీ ఆయన పరివారమూ ఢిల్లీ రైలుస్టేషనులో దిగినప్పుడు తీసిన చిత్రం

ఈ జిల్లా: ఇంగ్లండు రాయబార ప్రతిష్టంభన

అమెరికా మధ్యవర్తిత్వం లేదని స్పష్టీకరణ

వాషింగ్టన్, మే 26: ఇంగ్లండు ఈజిప్టు ఒడంబడిక సవరణవిషయమై ఏర్పడిన ప్రతిష్టంభనా పరిష్కారానికి అమెరికాప్రభుత్వం మధ్యవర్తిత్వం వహిస్తున్నదని ఈజిప్టన్ రచ్యక్‌పత్రికలలో వెలువడుతున్న వదంతులు నిరాధారమని అమెరికా విదేశాంగ ప్రతినిధి తెలియజేస్తున్నాడు. అమెరికాప్రభుత్వానికి ఇలాంటి ఉద్దేశమే లేదట. (రాయిటర్)

గాంధీజీ జేబుగడియారం పోయింది

న్యూఢిల్లీ, మే 26: పాట్నా నుంచి ఢిల్లీకి రైలులో ప్రయాణం చేసివస్తుండగా గాంధీమహాత్ముని వద్ద పాతికేళ్లనుంచి ఉంటున్న జేబుగడియారం పోయింది. 1921లో సత్యాగ్రహం నడిపినప్పట్నుంచీ, గాంధీ మహాత్ముని వద్దనున్న విదేశవస్తువు ఈ గడియారం ఒక్కటే. పాట్నా ఢిల్లీలమధ్య పోవలో ప్రతిపెద్ద స్టేషన్‌వద్ద గాంధీజీ దర్శనార్థం పెద్ద పెద్ద జనసమూహాలు నుమికూడినవి. ఈ జనసమ్మర్దంలో ఎవరైనా గడియారం దొంగిలించి ఉండవచ్చునని గాంధీజీ వెంటవచ్చినవారు అనుకుంటున్నారు.

సంధిప్రతిపాదనల నిర్ణయానికిరమ్మని చైనా కమ్యూనిస్టులకు ఆహ్వానం

ప్రభుత్వరాజకీయ సలహాసంఘసభలో తీర్మానం

నాన్‌కింగ్, మే 27: చైనా సిపుల్స్ పాలిటికల్ కౌన్సిల్‌లోని సందర్యం ప్రభుత్వాలు సంధి ప్రతిపాదనల నిర్ణయంలో జాప్యంచేయడంకు కమ్యూనిస్టు ప్రభుత్వాలకు ఆత్మవిశ్వాసం పంపడానికి ఏకగ్రీవంగా నిర్ణయించారు. ఆత్మవిశ్వాసాన్ని కౌన్సిల్ నిర్వాహకవర్గం వారు నిర్ణయిస్తారు. పక్షమిమిని రకాల శాంతి ప్రతిపాదనలకు గురించే నిమిత్తం ఒక సంఘాన్ని ఏర్పరచడానికి కౌన్సిల్ తీర్మానించింది. కౌన్సిల్ సలహాసంఘంలో 250 మంది ప్రభుత్వపక్షం 7 కమ్యూనిస్టులు. వీరు 2 నుంచి కౌన్సిల్ కార్యక్రమంలో పాల్గొనటంలేదు.

చైనా విద్యార్థుల నిరసన ప్రదర్శనలు

మంగళ, మే 26: మే 20 తారీకున పోలీసులు విద్యార్థులతో ఘర్షణపడి అనేకులను గాయపరచినందుకు విద్యార్థులు నిరసన ప్రదర్శనాలు సాగిస్తున్నారు. కమ్యూనిస్టులతో సంధిచేసుకోవాలని విద్యార్థులు ప్రదర్శన సాగిస్తుండగా చైనా పోలీసులు ఈచర్య తీసుకున్నారు.

ఈ ప్రదర్శనాల సందర్భంలో అనేకవేల విద్యార్థులు నగరమంతా జీప్ కార్లతో తిరిగారు. పోలీసులు వీరిని కని పెట్టివున్నారు. 82 మంది విద్యార్థులను అరెస్టు చేశారు.

పత్రికలపై నిర్బంధాజ్ఞ

శాంతిప్రతిపాదనలను భంగంకలుగజేసే వర్తమానాలను ప్రచురించినపని మిలిటరీ అధికారులు నిన్న 8 చైనాపత్రికలను నిషేధించారు. ఈ నిషేధాజ్ఞ చాంగ్ కైషేక్ సమ్మతితోనే జరిగిందని వ్రాయుటంవల్ల "షాంఘాయ్" అనే నాలుగో పత్రికకూడా ఈవేళ నిషేధించబడినది. ఈపత్రికను కార్మికులు తక్కువగా చదువుకుంటారు.

గ్రీస్ అంతర్యుద్ధం

ఇంకా సాగుతున్నట్లు అధికార ప్రకటన

ఏథెన్సు, మే 26: పశ్చిమ మాసిడోనియాలో నావుస్సానగరానికి 8 మైళ్ల దూరంలో ప్రభుత్వ సైనికులకీ గోరిల్లాలకీ యుద్ధం జరుగుతున్నదని నేటి ప్రభుత్వ వార్త తెలుపుతున్నది. యుద్ధం ఇంకా సాగుతూనే వున్నది. ఇప్పటికి ఒక ఆఫీసరు, 12 మంది సైనికులు మరణించారు. మరి 17 మంది గాయపడ్డారు.

దక్షిణగ్రీసులో లెనిడ్ పట్టణాన్ని 300 మంది గోరిల్లాలు దోపిడిచేసినట్లు కూడా ప్రభుత్వరక్షణ శాఖవారు తెలియజేస్తున్నారు.

ఉత్తర గ్రీస్‌లోని పైలాస్ పర్వత సమీపంలో (యుగోస్లావ్ సరిహద్దు) యుద్ధం చేస్తున్న ప్రభుత్వసైనికులపై యుగోస్లావు భూభాగంనుండి తుపాకులు పేల్చబడినవి. అక్కడికే ఈ మధ్యలో గోరిల్లాలు సారిపోయినారు.

రష్యాలో మరణ శిక్ష రద్దు

[అమెరికన్ యునైటెడ్ ప్రెస్]

లండన్, మే 27: నేరస్థులకు మరణశిక్ష విధించే ఆచారాన్ని సోవియెట్ రష్యాప్రభుత్వం ఇకనుంచీ రద్దుచేసివేస్తున్నట్లు మాస్కో రేడియో అధికారపూర్వకంగా ఈరోజు ప్రకటించింది. మరణశిక్షను ప్రప్రథమంగా రద్దుచేసిన అగ్రరాజ్యం సోవియెట్ రష్యాయే నన్నమాట. సోవియెట్ ప్రజలందరూ మాతృదేశం యెడల అత్యంత భక్తిశ్రద్ధలతో పని చేస్తున్నందున ఇట్టి శిక్షతో ఇక రష్యాకు నిమిత్తంలేదట. అమలుజరగవలసిన మరణశిక్షలను సోవియెట్ సుప్రీమ్ కౌన్సిల్ యావజ్జీవ కారాగార శిక్షలుగా మార్చివేస్తున్నది.

లాటిన్ అమెరికా రాజ్యాలతో అమెరికా సైనిక సహకారం

కాంగ్రెసుకు ట్రూమన్ అధ్యక్షుని సందేశం

వాషింగ్టన్, మే 26: లాటిన్ అమెరికా రాజ్యాలతో సంపూర్ణ సైనిక సహకారము చేయుటకు వీలుగ ఒక శాసనమును చేయవలసినదిగ అమెరికా అధ్యక్షుడు ట్రూమన్ కాంగ్రెసును కోరుచు నేడొక ప్రకటనచేసిరి. ఆయుధముల విక్రయమునకు, ఆయుధముల ప్రమాణము చేయుటకు, సైనిక, నౌకాశిక్షణ నొసగుటకు కూడ ఈ శాసనము అవకాశమివ్వవలెనని ట్రూమన్ సూచించెను.

ఈ శాసనము ప్రకారము సాధ్యమగు సైనిక సహకారమును కెనడాకు కూడ వర్తింపచేయవచ్చును. ప్రస్తుత పరిస్థితులలో కెనడా అమెరికాల ఉమ్మడి రక్షణ ప్రత్యేక ప్రాధాన్యము కలిగియున్నదనికూడ ట్రూమన్ అధ్యక్షుడు కాంగ్రెసుకు పంపిన ఈ సందేశమున తెలిపెను.

కెనడాగురించి బహిరంగముగ ట్రూమన్ ప్రకటించుట కిది ప్రథమము. పూర్వపు సంప్రతింపులలో కెనడా ప్రమేయము కలిగించుకొని యుండలేదు.

ఈ శాసనము ననుసరించి జరుగు ప్రతిపని ఐక్యజాతుల ప్రణాళికకు అనుగుణముగ నుండవలెనని తాను కోరుతున్నట్లు అమెరికా అధ్యక్షుడు ఈ సందేశమున స్పష్టముచేసెను.

తూర్పు మధ్యధరా ప్రాంతములలో కమ్యూనిజం వ్యాప్తిని అరికట్టుటకు తగిన చర్యలు తీసుకొన్న పిమ్మట అమెరికా అధ్యక్షులు తమ ఇంటిని చక్కబెట్టుకొనుటకు ప్రయత్నించుచున్నారని రాయిటర్ విలేఖరి వ్రాయుచున్నాడు.

న్యూఢిల్లీ, మే 27: ఈరోజుసాయంత్రం 5 గంటలకు మహాత్ముడు తాత్కాలికప్రధాని సర్ జాను కాల్విల్‌లో సంప్రతిస్తున్నాడు.

ఐక్య వంగరాష్ట్ర స్థాపన షరతులు

కలకత్తా, మే 26: బెంగాల్ భవిష్యత్ రాజ్యాంగ స్వరూపం విషయంలో కొన్ని షరతులు కుదిరినట్లు ఈమధ్య ప్రకటితమైంది. ఈ షరతులు శరత్‌చంద్ర బోస్ కాంతమంది లీగ్ నాయకులతో జరిపిన సమాలోచనల ఫలితంగా చేకూరినవి. వీటిలో కొన్నిటిని మార్పుచేయడానికి ప్రయత్నం జరుగుతున్నట్లు తెలుస్తున్నది. ఈ షరతులను ఏర్పాటుచేయుచున్నవారు సవరణ విషయమై తిరిగి సమాలోచనలు ప్రారంభించారు. ఇప్పుడు సవరణచేయతలపెట్టిన అంశాలు. (1) మిగతా భారతదేశంతో భవిష్యత్ వంగరాష్ట్రసంబంధం (2) వంగరాష్ట్ర శాసనసభ ఎన్నికలు ఈ రెండు అంశాలను మార్చి తిరిగి వ్రాసినట్లు అధికారపూర్వకంగా తెలుస్తున్నది.

స్వతంత్ర వంగరాష్ట్రం ఇటు హిందూస్థాన్‌లో చేరవలెనా, లేక పాకిస్థాన్‌లో చేరవలెనా, అనే అంశాన్ని మూడింట రెండువంతు మెజార్టీతో నిర్ణయించవలసిందని ఇప్పుడు సవరణ చేసినట్లు తెలుస్తున్నది. ఇదివరలో ఏదైక్కవోటు ఎక్కువ వచ్చినా దానికి కట్టుబడి వుండవలెనను కున్నారు. సవరణచేసిన రెండవ అంశంలో ఈసారి సంయుక్త నియోజకవర్గాలను ఇదివరకుకంటె గట్టిగా వక్కాణించడం జరిగినట్లు తెలుస్తున్నది. ఎన్నికలలో ఏ వర్గానికి చెందిన అభ్యర్థి పోటీచేసినప్పటికీ ఎవటివర్గానికి చెందిన వోట్లలో నూటికి 25 వంతులు పడ్డనే గెలిచినట్లుగా భావించడమువుతుంది. అధవా ఏఅభ్యర్థికి ఈవిధంగా వోట్లు రాకపోవడమే తటస్థిస్తే, పోటీచేసినవారిలో ఎక్కువవోట్లు ఎవరికివస్తే వారే గెలిచినట్లు ఈఅంశం ఇదివరకూ వున్నది. కాని, పాత్రికలందాన్నే, రెండు ప్రత్యేకవాక్యాలలోకి విభజించి సవరణచేశారు.

'బ్రిటన్ తన పాతసామ్రాజ్యతృష్ణను వదలివేయడం అవసరం'

బ్రిటిష్ కార్మికపక్షమహాసభ తీర్మానం

బ్లాక్‌పూల్, మే 26: పూర్వ సామ్రాజ్యతృష్ణను బ్రిటను వదలుకోవలెనని, వలసరాజ్య పరిస్థితుల నభివృద్ధి చేయటం ద్వారా గతించినదానికి పరిహారం ఇవ్వవలెనని ప్రభుత్వాన్ని కోరుతూ బ్రిటిషు కార్మికపక్ష సమావేశం తీర్మానించింది. ఇందు నిమిత్తమై ప్రభుత్వం ఈ కింది పనులు చేయాలని కోరింది.

1. పరిపాలనాధికారులైన వారినే వలసరాజ్యాలకు గవర్నర్లుగా నియమించాలి.
2. ఉన్నతోద్యోగాలలో కీలక పదవులలో పౌరులకు ప్రజలకు ఈ స్థానం ఇవ్వాలి.
3. ప్రజలయెడల పాలనధూతి వున్నవారినే ముఖ్యోద్యోగాలకు నియమించాలి
4. వలసరాజ్యాల్లోని ప్రజలకు కూడా తెల్లవారితో సమానమైన హక్కులివ్వాలి. ఇట్టి హక్కులవల్ల వారు లాభం పొందటానికి వారిని విద్యావంతులుగా చేయాలి.
(5) వారి జీవిత ప్రమాణం ఎక్కువయ్యేందుకూ నిరుద్యోగ సమస్య లేకుండా చేయటానికి వ్యవసాయాన్నీ పరిశ్రమలనూ బాగా అభివృద్ధిచేయాలి. అక్కడ క్రెడిట్ యూనియన్లను పెంపొందించాలి.
(6) వలసప్రభుత్వ శాఖవారు ఏర్పాటు చేసిన సోషలిస్టు ప్రణాళికలను అటూ దేశాల ఉద్యోగులకు వివరంగా బోధించి వారు వాటిని సక్రమంగా కొనసాగించేట్లు చూడాలి.

దక్షిణాఫ్రికా భారతీయులు

దక్షిణాఫ్రికా భారతీయుల సమస్యను ఒకరు లేవనెత్తటానికి ప్రయత్నించగా దక్షిణాఫ్రికా వలసరాజ్యంకాదు కాబట్టి అధినివేశ రాజ్యంకాబట్టి దానిని చర్చించటానికి వీలులేదన్నారు.

దీనిని సమర్థిస్తూ ప్రొఫెసరు లాస్కి ఇలా అన్నారు.

"ఈ సమస్యను చర్చించవలసిన అవసరమే తీరిపోయింది. ప్రభుత్వమే దానిని గురించి చర్చ తీసుకుంటున్నది. ప్రభుత్వ వలస శాఖవారు తెల్లవారికి రంగుజాతుల వారికి సమానమైన జీతాన్ని ఇవ్వాలని చేసిన నిర్ణయం రంగుజాతులపైనిషిద్ధాలను తొలగించుటానికి బాగా వుపయోగపడుతుంది."

లేబర్‌ప్రభుత్వం చేసిన నిర్బంధ సైనిక సమీకరణ చట్టాన్ని (కాన్స్క్రిప్షన్)

(2 వ పేజీ చూడుడు)

"మరీదీక్షతో పోరాడాలి"

వీట్‌నాం ప్రజలకు అధ్యక్షుడి హెచ్చరిక

సైగాన్, మే 26: వీట్‌నాం సేనలు చేసిన యుద్ధవిరామ సూచనకు ఏవిధమైన షరతులు లేకుండా లొంగిపోవలసిందని ఫ్రెంచివారు పంపిన సమాధానాన్ని వీట్‌నాం ప్రభుత్వం తోసివేసిందని వీట్‌నామ్ రేడియో ప్రకటిస్తున్నది. ఇప్పటికి 5 నెల్లనుంచీ ఈ యుద్ధం జరుగుతున్నది.

యుద్ధవిరామానికి మేము పంపిన సూచనకు ఫ్రెంచి హైకమిషనర్ 5 షరతులను పెట్టాడు. ఫ్రెంచిసైనికుల ఆయుధాలను వుండనిస్తు, వీట్‌నామీస్ లొంగిపోవాలని ఆయనకోరాడు. అందుచేత స్వాతంత్ర్యం వచ్చేవరకూ వీట్‌నాం సేనలు పోరాడుతునే వుంటవి. యుద్ధవిరామ సూచనను ఫ్రెంచి వలసరాజ్యశాఖామంత్రి ప్రకటించాడు.

హోచిమిన్ కృతనిశ్చయం

ఫ్రెంచివారి షరతులనుగురించి రేడియోలో మాట్లాడుతూ వీట్‌నామ్ ప్రభుత్వాధ్యక్షుడు హోచిమిన్ ఇలాఅన్నాడు: "ఈపరిస్థితుల్లో మనం ఇంకా దీక్షితో పోరాడి శత్రువును నాశనంచేయాలి. ప్రతి పౌరుడూ ఒక గోరిల్లాగానూ, ప్రతిపల్లె ఒకకోటగానూ మారాలి. విజయం మనకు తప్పదు." "నిష్కారణంగా అనేక వీట్‌నామ్, ఫ్రెంచిదుర్మార్గులు ప్రాణాలు కోల్పోకుండా చూడవలసినది"ని హోచిమిన్ ఫ్రెంచిప్రజలకు విజ్ఞప్తిచేశాడు.

"ఫ్రెంచి ప్రజాస్వామ్యం బర్లిన్లుగాక. ఫ్రెంచిదమాఖ్యలో స్వతంత్ర వీట్‌నామ్ నర్లిన్లుగాక" అని కోరుతూ ఆయన విజ్ఞప్తిని ముగించాడు.

ఫ్రెంచిహైకమిషనర్ పశ్చిమ తీరంలో చైనా కోస్తాలోని హ్యూ పట్టణాన్ని మూచి సైగాన్‌కు ఈవేళ తిరిగివచ్చాడు.

గాంధీజీ నెహ్రూ కృపలానీల గోష్ఠి

న్యూఢిల్లీ, మే 27: రాష్ట్రపతి కృపలానీ ఈరోజు మధ్యాహ్నం గాంధిజీని దర్శించి ఒక గంటసేపు సంభాషించాడు. ఆ తర్వాత పండిట్ నెహ్రూకూడా మహాత్ముని దర్శించాడు.

మీ నృత్తిలో మీ మనస్సును కేంద్రీకరించుడు. మీ తొందరలను మేము తొలగింతుము.
జనరల్
అమ్యూరెన్సు సొసైటి లిమిటెడ్

బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్
(స్థాపితము: 1908)
(బరోడాలో ఇన్‌కార్పొరేట్ చేయబడినది. సభ్యుల బాధ్యత పరిమితమైనది.)
హిందూస్థాన్ గవర్నమెంటు వారి ఆధీనంలో బరోడా గవర్నమెంటువారి ఆధీనంలో, ఆధ్వర్యంలో వారి పరిపాలనలోను స్థాపించబడినది.

అనుమతిపొందిన మూలధనము	రు. 2,40,00,000
జారీచేసి చందాచేసిన మూలధనము	రు. 2,00,00,000
చెల్లించిన మూలధనము	రు. 1,00,00,000
రిజర్వుఫండు	రు. 1,05,00,000

మద్రాసు బ్రాంచి
మదరాసులో నెం. 3, ఎస్ప్లనేడు రోడ్డు వీధియందు
ఈ బ్యాంకుయొక్క బ్రాంచియొకటి త్వరలో తెరువబడును.
కల్లూరి గోపాలరావు, ఏజంటు, కోయంబత్తూరు బ్రాంచి.
డబ్ల్యు. జి. గ్రాండ్‌వాటర్, జనరల్ మేనేజరు.

బిరిజినేట్ యూనివర్సల్ వజ్రములు
REGISTERED TRADE MARK
గంగానది వజ్రములలో అద్దు నా వజ్రములు & యాళిస్టార్ దొరకును.
చెయ్యువారు:—
కు. జగన్నాథదాసట్టి & కుటుంబరావు & సంగలవర్తులు.
పెద్ద బజారు ఏదీ — తిరుచినాపల్లి.

కావలెను

కొత్తగూడెం (భద్రాచలం రోడ్డు, వైజాం)లో మా ఆంధ్ర దినపత్రిక, సచిత్ర వారపత్రిక, భారతి మాసపత్రికలనువారిస్వంత బాధ్యతపై విక్రయించుటకున్యూస్ వెండరు కావలెను. వివరములకు మేనేజరు, ఆంధ్రపత్రిక, జి. టి మద్రాసు అని వ్రాయగోర్తాము.

మేనేజరు.

గంటల పంచాంగం

సర్వజిత్ సం॥ జ్యేష్ఠ శు॥ నవమి
1947 వం॥ మే 28 బుధవారం
బు॥ నవమి రా॥ 8 21 పూర్వాహ్ణ 11 59 వర్జ్యం సా॥ 7.11 ల 8.48 మ.

శు॥ దశమి మే 29 గురువారం
సు॥ నవమి సా॥ 7 58 ఉ॥ వ 12.8 వర్జ్యం రా॥ 8 40 ల 10.18 మ.

ఆంధ్రపత్రిక

సర్వజిత్ సం॥ జ్యేష్ఠ శు॥ నవమి
బుధవారము

బ్రిటిష్ ప్రభుత్వ కర్తవ్యం

"భారతదేశ భవిష్యత్. రాజకీయ స్వరూపము బ్రిటిష్ నిర్ణయమనంతరము గాని నిర్ణయమగుటకు అవకాశములేదు. భారత దేశమున బ్రిటిషు అధికారము ఉన్నంతవరకు మనము పొందికగ ఆలోచింపజాలము. భారత దేశ స్వరూపమును మార్చుట వారిపని కాదు. బ్రిటిషుప్రభుత్వము చేయవలసినదల్ల, భారత దేశమునువిడిచి వెళ్లిపోవుటే" అని గాంధిజీ సోమవారము ప్రార్థనసభలో ప్రసంగించుచు మరొక పర్యాయము తమ అకుంఠిత విశ్వాసమును, తమనిశ్చితాభిప్రాయమును వ్యక్తముచేసిరి.

భారతదేశము విభక్తముకావలెనా లేక అవి భక్తముగనే ఉండవలెనా యను విషయమును తేల్చుకొనవలసినవారు భారతీయులే నని బ్రిటిషుప్రభుత్వ ప్రతినిధులు విస్పష్టముగ ప్రకటించుచువచ్చిరి. గత సంవత్సరము భారత సమస్యాపరిష్కారమును సాధించుటకు మంత్రివర్గ రాయబారమును పంపుసందర్భమున బ్రిటిషు ప్రధాని క్లిమెంట్ అట్లీ "ప్రస్తుత ప్రభుత్వ స్థాపనమున ఎట్టిప్రభుత్వమేర్పడవలెనను విషయమును భారతీయులే నిర్ణయించుకొనవలెను. భారత దేశమును గురించి మాట్లాడుచుండినప్పుడు, అనేకజాతులు' అనేక మతస్థులు, అనేకభాషలు మాట్లాడువారు నివసించు దేశమది యని నాకుతెలియును. ఇందువల్ల ఏర్పడిన సమస్యలనుకూడనే నెరుగుదును. కాని ఆ సమస్యల పరిష్కరించుకొన వలసినవారు, ఆ కష్టముల అధిగమించి గమ్యస్థానమును చేరవలసినవారు, చేరగలవారు భారతీయులే." అని ప్రకటించియుండెను. గాంధిజీ ఇందుకు భిన్నమైనదానిని కోరుట లేదు. దేశమున తాత్కాలికముగ అశాంతి ఏర్పడినను, బ్రిటిష్ వారు మే 16 వ తేదీ పథకము ప్రకారము భారత దేశమును వదలి పోవలెనని గాంధిజీ హెచ్చరించెను. 1935 వ సంవత్సరము భారతప్రభుత్వ శాసనమునందలి ఫెడరల్ రాజ్యాంగ భాగమును రద్దుచేసినది మొదలు నేటివరకును బ్రిటిషుప్రభుత్వము అనేక ప్రతిపాదనలను చేయుచు, భారత నాయకులు, ప్రధాన రాజకీయ పక్షములు అంగీకరింప లేదను మిషపై, ఎప్పటికప్పుడు, ఆ ప్రతిపాదనల ఉపసంహరించుకొనుచు వచ్చెను. కొత్త ప్రతిపాదనలుచేసి, వాటిని ఉపసంహరించుకొనుచు బ్రిటిషుప్రభుత్వము జాతీయశక్తుల బలహీనపరుచుచు, ప్రతీప శక్తుల బలపరుచుచు వచ్చెను.

1940 ఆగస్టులో, అప్పుడు రాజప్రతినిధిగనున్న, లార్డు లిన్లిత్గో కేంద్రప్రభుత్వ పునర్నిర్మాణము విషయమై కొన్నిసూచనల ప్రతిపాదించిరి. కేంద్ర ప్రభుత్వమున సమప్రాతినిధ్య సూత్రమును తెచ్చిపెట్టిరి. జిన్నాగారి కీ విషయమై హామీకూడ ఇచ్చియుండిరి. అదేవిధముగ 1942 వ సంవత్సరములో క్రిప్సుప్రతిపాదనలు జిన్నాగారి దేశవిభజన కోరికను మన్నించెను. స్వయం నిర్ణయ సూత్రము పేరిట బ్రిటిషుప్రభుత్వము అప్పుడే భారతదేశ ఐక్యతను భగ్నమొనర్చెను. పాకిస్తాన్ హిందుస్తాన్‌ల స్థాపనకే గాక, రాజస్తాన్, స్థాపనకు కూడ క్రిప్సు ప్రతిపాదనలు పునాదులువేసినవి. అప్పట్నుంచి జిన్నాగారు కేంద్రమున సమప్రాతినిధ్యము, భవిష్యద్రాజ్యాంగమున పాకిస్తాన్ కావలెనని పట్టుబట్టుచు వచ్చెను. 1946 మే 16 వ తేదీ పథకము జిన్నాగారి ఈ రెండుకోరికలను మన్నించెను. ఇందువల్ల భారతదేశ భవిష్యత్తును నిర్ణయించుకొను అవకాశము భారతీయులకు లేకుండపోయెను. ఏక్షణమున కాక్షణము బ్రిటిష్ ప్రభుత్వమేభారతసమస్యల పరిష్కరించుటయు, భారత భవిష్యద్రాజ్యాంగ స్వరూపమును నిర్ణయించుటయు జరుగుచున్నది. డిసెంబరు 6 వ తేదీ ప్రకటన ఫిబ్రవరి 20 వ తేదీ ప్రకటన ఈ విషయమును ఋజువు చేయుచున్నవి. దేశవిభజన ఇప్పటికే పూర్తిగ జరిగిపోయినది. జూన్ 2 వ తేదీన భారతనాయకులీ విషయమున నిర్ణయము చేయనలసిన అవసరములేదు. డిసెంబరు 6 వ తేదీ, ఫిబ్రవరి 20 వ తేదీ ప్రకటనలు ఈ విషయమును నిర్ణయించినవి.

ఈ విధముగ బ్రిటిష్ ప్రభుత్వము భవిష్యద్భారత రాజకీయ స్వరూపమును, రాజ్యాంగ విధానమును కూడ నిర్ణయించి వేసెను. స్వయంనిర్ణయాధికారము జాతీయ అల్పసంఖ్యాకవర్గముల కుండుటనబట్టే కావచ్చును. కాని ముస్లింలు ప్రత్యేకజాతి కాదని బ్రిటిష్ ప్రభుత్వమే అంగీకరించెను. నలభైకోట్ల ప్రజలు గల ఏకజాతి భారతదేశమని బ్రిటిష్ ప్రధాని అట్లీ ప్రకటించియుండెను. తన భవిష్యత్తును నిర్ణయించుకొనవలసిన స్వాతంత్ర్యము, పాతిక సంవత్సరములలో రెండు పర్యాయములు స్వాతంత్ర్యరక్షణకు తన యువకులను రణరంగమున కంపిన జాతికి ఉండవలెనని వీరు తెలిపియుండిరి. అట్టి నిర్ణయముచేయుటకొక సాధనను తయారుచేయుటకు గత సంవత్సరము బ్రిటిష్ మంత్రివర్గ రాయబారమీదేశము వచ్చియుండెను. అట్టి సాధనను తయారుచేసెను. భారతీయులు ఆ సాధనమును ఉపయోగించుకొని నిర్ణయములు చేయుచుండిరి. కాని బ్రిటిష్ ప్రభుత్వము తిరిగి అసరోధములు కలిగించుచుండెను. ఆ నిర్ణయసాధనము నిష్ప్రయోజనమైనది. తాము సృష్టించిన సాధనను తామే నిర్వీర్యమొనర్చిరి. ఈవిధానము బ్రిటిష్ ప్రభుత్వ సంకల్ప ప్రకటనలకు పూర్తిగ విరుద్ధముగ నున్నది.

కనుకనే గాంధిజీ బ్రిటిషువారు మే 16 వ తేదీ పథకమును అనుసరించి భారతదేశమును వదలి వెళ్లవలెనని హెచ్చరించిరి. లండన్ సంభాషణల ధోరణిని తెలుపుతు వచ్చిన వార్తలు బ్రిటిషుమంత్రివర్గ మిప్పటికినీ భారత రాజ్యాంగ సమస్యాపరిష్కారమునకు మే16వ తేదీ పథకమే ఉత్తమమైనదని భావించుచున్నట్లు వెల్లడియైనది. ఆ పథకమును అంగీకరింపవలసినదనే వైస్రాయి జూన్ 2 వ తేదీన భారతనాయకులకు బ్రిటిషుప్రభుత్వము పక్షమున విజ్ఞాపనచేయనున్నాడు. కాంగ్రెసు, తదితర రాజకీయపక్షములు మే 16 వ తేదీ పథకమును, ఆ పథకమును విశదీకరించుచు డిసెంబరు 6 వ తేదీ చేసిన ప్రకటనను నిర్నిబంధముగ అంగీకరించెను. ఒక్క ముస్లిం లీగ్ మాత్రమే ఆ పథకమును అంగీకరించియుండలేదు. అంగీకరించునట్లుచేయుటకు బదులుబ్రిటిషు అధికారులు జిన్నాగారి మకురుతనమును ప్రోత్సహించుచు, ముస్లింలీగ్‌కు మద్దత్తునిచ్చుచుండిరి. తిరిగి ఇప్పుడు ఆ పథకమును అంగీకరింపమని విజ్ఞప్తిచేయుటలో గల వివేకము గాని, ఆంతర్యము గాని, ప్రయోజనముగాని బోధపడుటలేదు. భారతదేశము బ్రిటిషు కామన్వెల్తులో, సామ్రాజ్య అంతర్భాగముగ ఉండి, అధికార ప్రాబల్య సముపార్జనా ప్రయత్నములలో బ్రిటన్‌కు అండగ నుండునని రాజ్యాంగపరిషత్తు హామీ ఇచ్చియున్న పరిస్థితులు వేరొక విధముగ నుండును. కాని అట్టి ప్రతిపత్తి భారతీయులకు సమ్మతముకాదు. రాజ్యాంగ పరిషత్తు భారత ప్రజానీకపు అభిమతమును లక్ష్యతీర్మానము ద్వారా సువ్యక్తము చేసినది. అనిర్ణయ, అస్థిర అంతర్జాతీయ పరిస్థితులలో భారతదేశమును ఏకముగ నుంచుటకు బ్రిటిష్‌వారు భయపడుచుండిరి. యూరపులో దాదాపు అన్ని దేశములలో సోవియటు రష్యా అనుకూల ప్రభుత్వములుఏర్పడినవి. ఇంక ఆసియాలో చైనా బ్రిటిష్ ప్రాపకమునుండి తప్పిపోయినది. ఇతర దేశములును అదేస్థితిలో నున్నవి. వీటికి తోడు ఆసియాకు నాయకత్వమువహింపగల భారతదేశము కూడ తమ వశము తప్పిన "రానున్న తృతీయ సంగ్రామము"న బ్రిటన్ అమెరికాలు నామరూపములు లేకుండపోవలసివచ్చును. భారతదేశమును విభజించి బలహీనపరచిన తమపట్టు మరికొంతకాలము ఉండగలదని వీరు ఆశించుచున్నారు.

భారతదేశమును విభజించుటవలననే దేశమున బ్రిటిష్ ప్రాతికూల్యము హెచ్చును. ఒక్క ముస్లింలీగ్‌వారిని మినహాయించిన భారతీయులు యావన్మంది ఐక్య భారతదేశమునే గాఢముగ వాంఛించుచున్నారని మే 16 వ తేదీ ప్రకటనలో బ్రిటిషు మంత్రిత్రయము తెలిపియుండెను. అధిక సంఖ్యాకుల అభివృద్ధిని నిరోధించు అధికారమును అల్పసంఖ్యాక వర్గములు వినియోగించుటను తాము సహింపమని బ్రిటిషు ప్రధాని స్పష్టము చేసియుండెను.

ఈ పరిస్థితులలో బ్రిటిషు ప్రభుత్వము గాంధిజీ సూచించిన మార్గమును అనుసరించుటే ఉత్తమము. మే 3 వ తేదీన "అన్నిపక్షములు అంగీకరించి యున్న మే 16 వ తేదీ ప్రకటనమునే నిశ్చయముచేసి ఆ ప్రకారము తయారగు రాజ్యాంగమును 'అంగీకరించి, ఆ రాజ్యాంగము ప్రకారమేర్పడు భారత యూనియన్ ప్రభుత్వమునకు అధికారము అప్పగించి వెళ్లిపోవలెను." అని సూచించియుంటిమి. మొన్న సోమవారము ప్రార్థనసభలో ప్రసంగించుచు "గత సంవత్సరము మే 16 వ తేదీ మంత్రివర్గ రాయబార పత్రము ప్రకార మెట్టి భారతదేశ మేర్పడునో అట్టి భారతదేశమునకు అధికారము వదిలి వెళ్ళవలెను" అని గాంధీజీ తెలిపెను. తమ వాగ్దానముల పాలించి, అధికారమును భారతీయుల కిచ్చి వెళ్లుటకు సాధనముల బ్రిటిషు మంత్రివర్గము వైస్రాయితో సంప్రతించి తయారుచేయుచున్నట్లు తెలియుచున్నది. అధికార దత్తత సాఫీగా, సత్వరముగ, శాంతియుతముగ జరుగుటకు ఇంతకుమించి మార్గములేదు.

గాంధిజీ హెచ్చరిక

[1 వ పేజి తరువాయి]

హరించుకోడంవరకే బ్రిటిషువారి బాధ్యత. నిర్ణీతదినాన్నగాని ఆలోగా గాని, ఎట్టి పరిస్థితులలో నైనప్పటికీ, దేశం సంక్షోభంలో మటిగిపోయినాసరే బ్రిటిషువారు తమవాగ్దానం ప్రకారం భారతదేశంనుంచి వైదొలగిపోవాలి. విభజనద్వారాగాని, మరే రీతిగాగాని దేశముయొక్క ఆకారాన్ని ఇప్పుడు మార్చడానికి వీల్లేదనడానికి మరో హేతువుకూడా ఉన్నది.

కాయిదే ఆజమ్‌గారూ నేనూ కలిసి చేసిన సంయుక్తప్రకటనలో రాజకీయ ప్రయోజనాలను సాధించడంకోసం హింసను ప్రయోగించకూడ దని విజ్ఞాపించియున్నాము; ఈసూత్రం శిరసావహించదగి యున్నది. దేశం ఈ డాక్యుమెంటును కూడా సరకుగొనకుండా హింసాకాండను యథాప్రకారం కొనసాగించినా బ్రిటిషువారు దానికి లొంగిపోరని మాత్రం ఆశిస్తున్నాను.

హత్యాకాండలు జరుపుతున్న ఉన్మాదులయొక్క తృష్ణను తీర్చినట్లయితే పరిస్థితులు వెంటనే కుదటబడగలవనే వెర్రి ఆశతో బ్రిటిషుప్రభుత్వం ఇప్పుడు వారికి లొంగిపోయిందో, అనంతమైన రక్తప్రవాహానికి వారు దారిచేసినవారౌతారు.

భారత దేశానికి ఈదారుణమైన పైతృకాన్ని అంటగట్టినందుకు బ్రిటిషుప్రభుత్వంమీద భారతీయులేగాక యావత్ప్రపంచమూ నిందమోపకమానదు. బ్రిటిషు ప్రభుత్వం ఇప్పుడు ఈ ఘోరమైన పొరపాటు చేసినట్లయితే, హింసాచర్యలను తగిన మోతాదులో చేసిన వారికి ఏది కోరితే అది మారు మాట్లాడకుండా లభిస్తుందన్న దురాశే ఒకటి ప్రజలలో కల్పించినవారవుతారు.

కాబట్టి ఎంతటి హింసాకాండనైనా సాహసంతో ఎదుర్కొనవలెనని దేశభక్తుడయిన ప్రతివానికీ నేను బోధించగోరుతున్నాను. అందులో బ్రిటిషు ప్రభుత్వం తప్పకుండా దీనికి తాళుకోవాలి. ఎంతటి దారుణమైన మారణకాండ సంభవించినప్పటికీ లక్ష్యచేయకుండా, బ్రిటిషు ప్రభుత్వం అమాత్యత్రయ పథకాన్ని అనుసరించి సరిగా దాని ప్రకారమే భారతదేశాన్ని విడిచిపెట్టి పోవాలి.

నేడు బ్రిటిషుప్రభుత్వం కింద ఉండగా మనం గృహదహనాలు హత్యలు సాగించి పరమనైచ్యానికి ఒడిగట్టాము. బ్రిటిషువారు వైదొలగిన తర్వాతనైనా మనకు జ్ఞానోదయం కాగలదనీ, విషయాలు నిలకడగా ప్రశాంతంగా ఆలోచించుకొని చేశాన్ని అఖండంగా ఉంచడమా లేక రెండుగా గానిబహుళంగాగాని విభాగించడమా అన్నది పోట్లాడుకోకుండా నిర్ణయించుకోగలమనీ ఆశిస్తున్నాను. మనం ఈవిషయం మీద ఒకవేళ పోట్లాడుకోక తప్పని సరి అయినప్పటికీ, మనం ఇప్పటంత నైచ్యానికి అప్పుడు దిగలేము." ఈ పర్యాసారంభంలో గాంధీజీ ఇలా అన్నాడు: "ప్రార్థన అమూల్యమైన సాధన. ఎవరో కొందరు అభ్యంతర పెట్టారని చెప్పి ప్రార్థనను విరమించడానికి వీలులేదు. మీరు నిన్న నా విజ్ఞాపనను ఆలకించి సమావేశంలో ఆదర్శప్రాయమైన విధంగా ప్రవర్తించారు. అభ్యంతర పెట్టే వారికి ఏమాత్రమూ హాని కలిగించకుండా మీరు నిగ్రహంతో ప్రార్థనచేయడం అభ్యసించవలెనని విజ్ఞప్తి చేస్తున్నాను."

పంజాబు మత సంక్షోభము

పంజాబుప్రజలకు సర్దార్ బలదేవ్‌సింగ్ హామీ

లాహోరు, మే 26: సోమవారము నాడు లాహోరు శాంతముగా నుండెనని, రెండుపోట్లమాత్రము యిండ్లకు నిప్పంటించిరని ఒకడు గాయపడిన సంఘటన మరియొకటి జరిగెనని అధికారిత్వా తెలిసినది. అల్లరులు జరిగిన ప్రాంతములలో యిండ్లను పడగొట్టు కార్యకలాపములు సాగుచున్నవి. మిలిటరీవారు, పోలీసువారు నగరములో గస్తీతిరుగుచున్నారు.

సర్దార్ బలదేవ్‌సింగు హామీ

లాహోరు, మే 26: 'భద్రతకై పంజాబునందలి అధికారులు అదనపు ఏర్పాట్లు చేయుచున్నారు. పంజాబు సంక్షోభమును ఆప గవర్నరు వేగిరపడుచున్నాడు' అని ఢిల్లీకి తిరిగివెళ్లుటకు పూర్వము దేశరక్షణ శాఖ సభ్యుడు సర్దార్ బలదేవ్‌సింగ్‌గారు పత్రికా ప్రతినిధుల సభలో చెప్పిరి. 'ధన ప్రాణ రక్షణార్థై జరుగుచున్న యేర్పాట్లు చాలా సమర్థమైనవిగానూ, కొద్దిరోజులలో అవి పంజాబంతట అమలుపరుపబడునని సర్దార్ బలదేవ్‌సింగు చెప్పెను. సరీన్, ఢిల్లీలో అరెస్టయిన 7 స్త్రీలు ఒక మేజిస్ట్రేటుపై గావించిన ఆరోపణలు తనకు ఆవేదన కలిగించెనని ఆయన చెప్పెను.

అమృతసరు, లాహోరుల పరిస్థితులను గూర్చి బలదేవసింగుగారు గవర్నరుతో ఒకగంటపైగా మాట్లాడియుండెను. గవర్నరువద్దకు పోవుటకు పూర్వము కాంగ్రెసు, అకాలీనాయకులతో సంప్రదించెను.

తాత్కాలిక ప్రభుత్వఆర్థికశాఖమంత్రి లియాకతాలీఖాను నేడు పంజాబు గవర్నరుతోను, లీగు నాయకులతోను సంభాషించెను.

అమృతసర్‌లో పోలీసు కాల్పులు

అమృతసరము, మే 26: అమృతసరములో కర్ఫ్యూ సడలింపబడిన ఉ॥ 9 నుండి సా॥ 5 వరకు మూడుచోట్ల ఇండ్లకు నిప్పంటించిరి. 2 పెద్ద భవనములు నాశమయ్యెను. ఒకనిని పొడువగా అతడు చచ్చిపోయెను. మరి యొకనికి గాయములు తగిలెను.

సాయంసమయమున రెండు ప్రాంతములలో ప్రజలు రాళ్లు రువ్వుకొనిరి. యిద్దరికి గాయములు తగిలెను. పోలీసులు చాలాబారులు కాల్చిన తరువాత పరిస్థితులు శాంతించెను. పోలీసు కాల్పులలో యెవ్వరు గాయపడలేదు.

తుపాకి దెబ్బలు తిన్నవారిని యింకా 9 మందికి ఆసుపత్రికి తెచ్చిరి. వీనితో గాయపడిన వారి మొత్తం 43. మరణములు నాల్గు. దారిన పోవుచున్నవారిని కొట్టిన సంఘటనలు, జనసమూహములు ఒండొరులపై రాళ్లు రువ్వుకొన్న సంఘటనలు జరిగెను. అరడజను ప్రేలుళ్లుగూడ జరిగెను.

శాంతికై అఖిలపక్ష సభ

లాహోరు, మే 26: సంక్షుభితమైయున్న పంజాబు రాష్ట్రములో శాంతి సుస్థిరాభివృద్ధులను నెలకొల్పుకొన్నాళ్ల నుండి ప్రయత్నించుచుండిన జమ్మదాసు ద్వారకదాసుగారు మే 28 తేదీ నాటికి అఖిలపక్షసభ నొకదానిని సమావేశపరచనున్నారు. పార్టీ నాయకులందరికి ఆహ్వానములు పంపబడినవి. తన ప్రయత్నములకు పండిత నెహ్రూ ఆనుకూల్యము వెల్లడించెనని ద్వారకదాసుగారు చెప్పుచు సభ జయప్రదమగుటకు అన్నిపక్షముల వారు తోడ్పడవలెనని కోరుచున్నారు. (ఆ. ప్రె.)

కందుకూరులో తిరిగి మతకలహం

ఒకని మరణం: 10 మందికి గాయాలు

నెల్లూరు, మే 27: నెల్లూరుజిల్లా కందుకూరు గ్రామంలో తిరిగి నిన్న సాయంకాలం రెండు మతాలవారి మధ్య కలహాలు రేగినవి. తత్ఫలితంగా ఒకరు మరణించినట్లు, 10 మంది గాయాలు పడినట్లు తెలుస్తున్నది.

జిల్లా కలెక్టరు, జిల్లా పోలీసు సూపరింటెండెంటు కందుకూరువెళ్లి విచారించుచున్నారు.

జీతాల కమిషనువారి విచక్షణ

న్యూఢిల్లీ, మే 26: జీతాల కమిషను వారి విచక్షణకు అసమ్మతి తెలుపుటసగాను ఢిల్లీలో కేంద్రప్రభుత్వాధికారమున నున్న ఆకౌంటెంటు జనరల్, ఇతర అకౌంటు ఆఫీసుల ఉద్యోగులు నేడు కార్యాలయములకు హాజరై పనిచేయుటమానిరి.

నీళ్లు కార్యాలయములవారు, కలకత్తా, బొంబాయి కార్యాలయములవారు నేడు పనులు మానిరని ఆ ప్రదేశములనుండి వార్తలు వచ్చినవి. (ఆ. ప్రె.)

స్వాతంత్ర్యసాధనతో కాంగ్రెస్ సంస్థ అవసరం తీరిపోదు

నిర్మాణకార్యక్రమం ద్వారా సామాజికవిప్లవాన్ని తేవలసివున్నదని శంకరరావుదేవ్ ప్రకటన

అహమ్మదాబాద్, మే 26: "కాంగ్రెసు ప్రచారకులలో మాట్లాడుతూ, కాంగ్రెసు కార్యదర్శి శంకర్‌రావు దేవుగారు ఇలా అన్నారు: స్వాతంత్ర్య సంపాదనతో కాంగ్రెసుసంస్థ అవసరం తీరిపోదు. భారత రాజకీయ విప్లవంలో మొదటిఘట్టాన్ని మాత్రమే కాంగ్రెసు దాటింది. నిర్మాణ కార్యక్రమంద్వారా ప్రజాస్వామ్యాన్ని స్థాపించే సామాజిక విప్లవాన్ని సాధించవలసికాంగ్రెసు పూనుకోవాలి. దీనిని ఎంత ఎక్కువ నైతిక శక్తిద్వారా సాధిస్తే అంత మంచి ఫలితాలు విప్లవంవల్ల కలుగుతవి. రాజకీయ విప్లవంలో దారితీసిన గుజరాత్ ఈ సామాజిక విప్లవానికికూడా దూర్గదర్శకం కావాలి."

దేశభవిష్యత్ పాలనకు మనం సిద్ధంకావలెను

తాత్కాలిక ప్రభుత్వము విషయమై నెహ్రూ ప్రస్తావన

ఢేరాఘాజీఖాన్, మే 26: స్థానిక కాంగ్రెస్‌వాదుల సభలో నుపన్యసించుచు పండిత జవహర్‌లాల్ నెహ్రూ గారిట్లు చెప్పిరి:—అనేక సమస్యలను మన మెదుర్కొనవలసియున్నాము. వీనిలో కొన్ని, కంట్రోళ్లవంటివి, అత్యంత ప్రధానమైనవైనప్పటికి క్లిష్టమైనవి. కొన్ని, మత సంక్షోభము వంటివి, మన కత్యంత సంతాపము కలిగించునవి. కాని జాతీయస్వాతంత్ర్యము, దేశముయొక్క భవిష్యత్ పరిపాలనమును నిర్వహింప సంసిద్ధులమగుట అను పెద్ద సమస్యలకు మనము ప్రాధాన్యమొసంగవలసి యున్నది. తాత్కాలిక ప్రభుత్వము నేర్పరుప మమ్ము ప్రోత్సహించిన పరిస్థితులు యిప్పుడు సంపూర్ణముగా మారినవి. అనంతర పరివర్తనలను మేము ఊహించుకొన గలిగి యుండనియెడల బహుశః తాత్కాలిక ప్రభుత్వ మేర్పరుపవలసినదని గానించినను మేము నిరాకరించి యుండెడివారము. బ్రిటిషువారిని భారతదేశమునుండి పారదోలుటకు తోడ్పడిన పాతనినాదములు నిరర్థకములైనవి. ఈ కాలమునకు తగనివైపోయినవి. మన పోరాటము యింకను ముగియలేదు. కాని మనము ద్విగుణీకృతోత్సాహముతో కాంగ్రెసును బలపరచి యింకను విచ్ఛిన్నముకాకుండా నున్న జాతీయశక్తులను సరియైనమార్గములలో బెట్టవలెను. పంజాబు బెంగాలు విభజన సూదన ముస్లిములీగ రాజకీయులకు వాస్తవికత చేకూర్చినది. త్వరితముగా నిర్ణయములు జరుగుటకిది యదను / భారతయూనియనులో చేరవలెనని బలవంతపెట్టకుండుటకు కాంగ్రెసువారు 1942 సంవత్సరములో నిశ్చయించియుండినప్పటికి కాంగ్రెసు యింకను భారతదేశ ఐక్యతలో విశ్వాసము కలిగియున్నది." అ. ప్రె.

బ్రిటిష్ కార్మికపక్ష తీర్మానాలు

(1 వ పేజి తరువాయి)

ఆర్టు) సభవారా మోదించారు. నాలుగు వంతులు సభ్యులు అనుకూలంగానూ, ఒకవంతు ప్రతికూలంగానూ వోటుచేశారు.

దీనిని ప్రతిఘటిస్తూ 'ఈ శాసనంవల్ల వ్యక్తి స్వాతంత్ర్యం నశిస్తున్నదనీ, దీని ప్రకారం సేవలో శిక్షణాసేవారికి 1961 సం॥ దాకా అంటే యుద్ధానంతరం 16 సం॥ల దాకా స్వేచ్ఛ నశిస్తుందంటూ' ఒక కోత తీర్మానాన్ని ఒకరు ప్రతిపాదించారు. దీనికి ప్రొ॥ లాస్కి సమాధానమిస్తూ ఇలా అన్నాడు. "బ్రిటను ఆత్మరక్షణ చేసుకోవాలంటే ఈ శాసనం చేయక తప్పదు. లేకపోతే దారిద్ర్యం, ఆకలి, నిరుద్యోగ సమస్యలను కలిగించికానీ, లేక సైనికులకు విపరీతమైన ప్రత్యేక సౌకర్యాలనిచ్చి కాని సైన్యాన్ని నిర్మించవలసి వుంటుంది."

ఈ కోత తీర్మానానికి 5,71,000 వోట్లు అనుకూలంగానూ, 23,82,000 వోట్లు ప్రతికూలంగానూ వచ్చినై.

కమ్యూనిస్టుల ధోరణి

మాన్చెస్టర్, మే 25: బ్రిటిషు-అమెరికన్ అప్పు ఒడంబడికను సవరించాలని, బ్రిటిషు వలసరాజ్య ప్రజానాయకుల, ప్రధానమంత్రుల సమావేశాన్ని శీఘ్రాటు చేసి, సంయుక్త ఆర్థిక ప్రణాళికను చర్చించాలని కోరుతూ కమ్యూనిస్టు పార్టీ తరపున ఆర్థర్ హార్నర్ ఒక ప్రకటన చేశాడు. రేపు జరుగనున్న లేబర్ పార్టీ వార్షిక మహాసభను పురస్కరించుకొని ఆర్థర్ హార్నర్ యీ ప్రకటన చేశాడు.

బ్రెట్టన్ ఉడ్సు ఒడంబడిక ఉన్నప్పటికి, దీర్ఘకాలిక ప్రణాళిక క్రింద విదేశాలతో బ్రిటన్ తన వాణిజ్యసంబంధాలను పెంపొందించుకొనే స్వాతంత్ర్యం సాధించుకోవాలని యీ ప్రకటనలో సూచించబడింది. బ్రెట్టన్ ఉడ్సు ఒడంబడిక ననుసరించి అమెరికా తన విధ్యుక్తాన్ని నెరవేర్చకపోయిందని ఆంతరంగికంగా దేశంలో నిరుద్యోగాన్ని రూపుమాపి అందరికీ వృత్తి కల్పించలేక పోయిందని, రాజకీయ షరతులు లేకుండా విదేశాలకు ఋణాలు నివ్వలేక పోయిందని ఆర్థర్ హార్నర్ తన ప్రకటనలో తెలిపాడు. "తన ఉత్పత్తిక్రమాన్ని పునర్వ్యవస్థీకరించుకొంటూ తన అవసరాలకు, ప్రపంచావసరాలకు సరిపోయేటంత ఉత్పత్తిని బ్రిటన్ సాధించగలిగితేనే యీ డాలర్ సమస్యను జయప్రదంగా అధిగమించగలదు. అంతేగాని అంతర్జాతీయంగా యే విధానాన్ని నిర్ణయించినా యీ సమస్య పరిష్కృతం కాజాలదు" అని ఆ ప్రకటనలో ఉంది.

"పరిహద్దురాష్ట్రభవిష్యత్తు పొన్నటి ఎన్నికలలోనే స్పష్టపడింది"

కాంగ్రెస్ కార్యదర్శి శంకరరావ్‌దేవ్ స్పష్టీకరణ

అస్సాంవిషయంలో లీగుకు ఎట్టి హక్కులేదని హెచ్చరిక

అహమ్మదాబాదు, మే 26: స్వయం నిర్ణయాధికార సూత్రం ఆయా ప్రదేశాలనుబట్టి వర్తిస్తుంది కాని వర్గాలను బట్టి వర్తించదని అఖిలభారత కాంగ్రెస్ మహాసభ ప్రధాన కార్యదర్శి శంకరరావు దేవ్ గారు ఇక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో తెలియజేశారు. వీరు ఇలాకూడా అన్నారు. రాజాజీ సూత్రానికికూడా ప్రాతిపదికఇదే. ముస్లింలీగుదీని ఆచరణకు ఒప్పుకొని వుండవలసింది. సర్వకాల సర్వావస్థలలోనూ విశ్వభారత దేశస్థాపనే కాంగ్రెస్ లక్ష్యం. యావద్భారత దేశంపై ఏక కేంద్ర ప్రభుత్వం వుండవలె నన్నదే కాంగ్రెస్ ఆశయం. ఐతే ఏ ప్రాంతమైనా భారత సమాఖ్యలో చేరదలచకపోతే అట్టి ప్రాంతాన్ని కాంగ్రెస్ చేరవలసిందని ఎన్నటికీ బలవంతంచేయదు. ఏ ప్రాంతమైనప్పటికీ తన అభిమతానికి అనుగుణంగా నడుచుకోవచ్చు. విచ్ఛిన్నంగా ఏర్పడవలసిన సమాఖ్యలో నిర్బంధ విధానానికి తావులేదు. అదే సూత్రాన్ని అనుసరించి పంజాబునుగాని పశ్చిమ బెంగాలునుగాని బలవంతాన పాకిస్తాన్‌లోకి లాగడానికి వీల్లేదు.

సరిహద్దురాష్ట్రసమస్య గతి ఎన్నికలలోనే స్పష్టంగా తేలిపోయింది. పాకిస్తాన్ సమస్యమీదనే ఆ రాష్ట్రంలో ముమ్మటి ఎన్నికలు జరిగినవి. తిరిగి మూడ్నెల్లకు రాజ్యాంగం ఏర్పడేవరకూ గతపారి ఎన్నికలలో స్పష్టపడిన నిర్ణయానికే కట్టుబడివుండక తప్పదు. కొత్త ఎన్నికలలో ఏదైనా 'మార్పు వచ్చివల్లయితే(తప్ప) ఏ విధంగానూ అడ్డుపడదు. పడలేదు. ఇకపోతే అస్సాం రాష్ట్రసమస్య. అస్సాం సమస్యకూ, సరిహద్దురాష్ట్ర సమస్యకూ యెక్కడా పోలికలేదు. అస్సాంరాష్ట్రం ముస్లిం ప్రజలు అధికసంఖ్యాకులుగా వున్న రాష్ట్రంకాదు. అందువల్ల అస్సాం విషయంలో లీగ్ కోర్కెలను కాంగ్రెస్ ఏ మాత్రం పాటించదు.

ప్రస్తుతం అమలులోవున్న కంట్రోళ్లు విధానానికి కాంగ్రెసు సుముఖంగా లేదని, చాలామంది కాంగ్రెసువారు ఈ కంట్రోల్ పద్ధతి రద్దుకావడంఅవసరమనికోరుకున్నారనీ శంకరరావుదేవ్ గారన్నాడు.

బొంబాయి నగరం మహారాష్ట్ర దేశంలో చేరడం అవసరమన్నదే తన నిచ్చితాభిప్రాయమనీ, ఎటు ఏమన్నప్పటికీ ఆ అభిప్రాయాన్ని తాను మార్చుకోవలసిన అగత్యమేమీ కనబడడంలేదనీ, ఈ అభిప్రాయానికి కారణాలు తేల పోతేనేకూడా దేవ్ గారన్నారు. భాషాప్రయుక్త రాష్ట్ర విభజన అనవచ్చినప్పుడు అన్నిసమస్యలూ పరిష్కారం కాగలవని కూడా స్పష్టపరిచాడు.

ప్రమాదము రాబోతున్నది.

కాని కంగారు పడవలదు. పయోరియా, జింజివిటిస్, నెత్తురు కారు చిగుళ్లు, దుర్వాసన, మున్నగు అన్నిరోగ - దంతబాధలను మిక్కిలి శక్తివంతమైన 'థిమోసిన్'తో నివారించుకొనుడు.

బ్రష్ లేక వ్రేలికొనతో, థిమోసిన్ పేస్టుగానైనాపొడిగానైని వుపయోగించవచ్చును.

టి. ఎం. ఠాకూర్ అండ్ కో.,
1/10, 1/10, స్ట్రింగర్ వీధి,
జి. టి. మద్రాసు.

కావలెను

కొకరకపు సిగరెట్లు, నిప్పుపెట్టెలు, సబ్బులు, తలనూనెలకు ఏజెంట్లు కావలెను. చుట్టలకు, మరతులకు, 1947-వ సంవత్సరపు క్యాలెండరుకు వ్రాయుడు:
FEDERAL INDUSTRIES,
No. 330, Lahore. 2 (2-88)

"కడుపునిండా భోంచేసిన తరువాత ..."

బిస్మాగ్ BISMAG

"కడుపునిండా భోంచేసిన తరువాత" మంకా చేయ వలసిన పని యున్నచో, బిస్మాగ్ (బైసురేటెడ్ మెగ్నీషియాకు సంగ్రహ పేరు) నుతీసికొనుము. ఇది అజీర్ణము, మరుదల లేకపోవుట, ఆయాసము, అలసట, మంకా యితర ఉదర బాధలకు అమోఘముగా పనిచేయును.

పిల్లలుగానైని లేక పొడిగానైని అందరు తెమిస్టుల వద్దను లభించును.

Sole Distributors in India:
Geoffrey Manners & Co., Limited
BOMBAY, CALCUTTA, MADRAS and LAHORE.

ట్రావెన్‌కూర్ సప్లయిస్ ఏజన్సీ,
బొంబాయి

ట్రావెన్‌కూర్ రబ్బర్ వర్క్సు వారి ప్రాడక్టులను సప్లయి చేయుదురు. మెకానికల్, ఇండస్ట్రియల్, ఆటోమోబైల్, సైకిల్, సర్జికల్, మరియు జనరల్ ప్రాడక్టులు, కాబ్ టైర్లు ప్రత్యేక క్షేమము. రబ్బరులో ఏ వస్తువులైనా లభించును. నాణ్యము, మన్నిక గలిగినవి.

డిస్ట్రిబ్యూటర్లు:
KANARICH & Co,
30, General Patters Road,
Mount Road, Madras.

"ఈశ్వరుస్ గనోక్వెల్"
అన్నిసెగలను అద్భుతముగ తగ్గించును
(అన్నిముదులషాపులలో)
ఈశ్వరుస్ ఫార్మసీ, రాజమండ్రి.

భాషారాష్ట్రతీర్మానాన్ని రాజ్యాంగ పరిషత్తు అధ్యక్షులే ప్రతిపాదించారు

డాక్టర్ పట్టాభిసీతారామయ్యగారి వ్యాఖ్య

చెన్నపురి, మే 26 : డా॥ భోగరాజు పట్టాభిసీతారామయ్యగారిని ఆంధ్రపత్రిక ప్రతినిధి శ్రీబాగ్‌లో ఇంటర్వ్యూ చేసి రాజ్యాంగపరిషత్తు భాషారాష్ట్ర తీర్మాన వ్యవహారముల గూర్చి అడుగగా ఇట్లు చెప్పిరి :



భాషారాష్ట్ర తీర్మాన ప్రశంస వచ్చినప్పుడు మొదట్లో సారధ్య సంఘంవారు ప్రథమ సమావేశంలో ఇది రాకూడదన్నారు. తర్వాత అది సరియైన వ్యవహారము కాదని పార్టీసభలో నేను అసమ్మతి చెప్పాను. అల్లా అనడంలో సారధ్య సంఘం తనకులేని అధికారాన్ని తెచ్చిపెట్టుకున్నది. తమ ఎదుట ఉంచిన విషయాలకు క్రమాన్ని ఏర్పరచుటయే సారధ్య సంఘంవారి విధి. ఒకసారి సారధ్యసంఘంవారి ఎదుటకు విషయాలను మనం పంపినప్పుడు ఏ విషయాన్ని స్వీకరించాలి ఏ విషయాన్ని వదిలివేయాలి అని అది నిర్ధారింప పూనుకోవడానికి దానికి హక్కులేదు. ఫలాని విషయాన్ని సారధ్య సంఘానికి పంపుతున్నాము. అన్నప్పుడు ఆ విషయం తీసుకోదగిందో వదిలివెయ్యదగిందో ముందే నిర్ణయింపబడిందన్నమాట. తర్వాత మళ్లీ ఈ ప్రమేయం వచ్చినపుడు ఈ విషయాన్ని కేంద్ర రాష్ట్ర రాజ్యాంగ నామోదానిర్ణయ సంఘాలకు పంపించామన్నారు. ఒకసారి సారధ్యసంఘం నిరాకరించిందన్న ప్రస్తావన రానవసరంలేదు. అప్పటినుంచి యమునా తరంగిణిలో ఎంతో నీరు ప్రవహించింది.

సారధ్య సంఘంచేసిన తప్పేమంటే దానికిలేని అధికారాన్ని ఆపాదించుకొని విషయాన్ని వాయిదా వేసింది. రాజ్యాంగపరిషత్తువారి మూడవ సమావేశాన్ని చూస్తే ఇది "ప్రిలిమినరీ" సమావేశంకన్న ఎక్కువైనదనిబుజువుఅయింది. కేంద్రాధికార నివేదిక ఒకటి సమర్పించబడింది. ప్రాథమిక హక్కుల నివేదికను గూడా చర్చించింది.

అందువల్ల రాజ్యాంగపరిషత్తు గతసమావేశాలు మూడూ ప్రథమ కార్యకలాప నిర్ణయ సమావేశాలనడంకన్న హెచ్చుపనే చేశాయని చెప్పాలి. రాజ్యాంగపరిషత్తువారి తొలి సమావేశదశలో భాషారాష్ట్ర తీర్మాన ప్రశంస రారాదని సారధ్య సంఘంవారు చేసిన నిర్ణయం గూడా నిర్వీర్యమైనదేనని తేలుతోంది.

ఇకముందు చెయ్యవలసిన పనిగూర్చి ఏకాభిప్రాయానికి వచ్చారు. ఈ విషయాన్ని కమిటీలవారు విచారిస్తారన్నారు. ఈ సంగతిని రాజ్యాంగపరిషదధ్యక్షులే రాజ్యాంగపరిషత్సమావేశాంతంలో ప్రకటించారు. అనగా భాషారాష్ట్ర తీర్మానాన్ని నిర్వివాదమైన హంశంగా అధ్యక్షస్థానాన్నుంచి ప్రతిపాదించారన్నమాట. ఈ కమిటీలు జూన్ 2 న ఎల్లాగో సమావేశమౌతున్నాయి.

అస్సాం సమస్యలు

గవర్నర్ సర్ అక్బర్ హైదరీ అభిప్రాయాలు

గౌహతీ, మే 25 : గోవాల్‌పరా, కామరూప్ జిల్లాలలో పర్యటించి సర్ అక్బర్ హైదరీగారు షిల్లాంగ్‌కు తిరిగి వెళ్తూ దారిలో ఇక్కడ 3 గంటలసేపు ముకాముచేశారు. సర్ అక్బర్ హైదరీగారు ఇక్కడ ఒక పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఉపన్యసిస్తూ, అస్సాం రాష్ట్రంలో తాను మున్ముందు వహించవలసియున్న గురుతర బాధ్యతలను సక్రమంగా నిర్వహించగలందులకై రాష్ట్ర పరిపాలనా పద్ధతి సంస్కరించి బాగుచేయాలనీ, రాష్ట్రముయొక్క, సమాజ సంపదలను ఇతోధికంగా వినియోగించుకోవాలనీ అన్నారు.

కొండప్రాంత ప్రజల రాకపోకలమీద విధించిన నిబంధనల గురించి ప్రస్తావిస్తూ, కొండజాతులవారు అస్సాంలోకి ఏమరతులమీదవచ్చి నివసించేదీ, ముందు తేల్చుకుంటేనేగాని ఆ నిబంధనలను రద్దుచేయడానికి వీలుండదనీ, అయితే కొండజాతులవారికి యథేచ్ఛగా రాష్ట్రప్రజలతో పూర్తిగా కలిసి మెలిసి పోవడానికి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వముయొక్క విధానమనీ గవర్నర్ చెప్పాడు.

అస్సాంరాష్ట్రంనుంచి సిల్హెట్టును వేరుచేయడం విషయమై మీఅభిప్రాయమేమని ప్రశ్నించగా, ఇది అస్సాంప్రజలు, సిల్హెటుప్రజలు తమలో తాము తేల్చుకోవలసిన విషయం అని హైదరీగారు అన్నారు. భూమిసమస్య గురించి ప్రస్తావిస్తూ, ప్రభుత్వముయొక్క అనుమతిలేకుండా భూములను ఆక్రమించడానికి ఏ ఒక వ్యక్తికిగాని, వర్గానికిగాని హక్కులేదని నొక్కివక్కాణించాడు. శాసనోల్లంఘనోద్యమంలో పాల్గొన్న వ్యక్తులకు లోగడ ఇవ్వబడిన ప్రత్యేక హక్కులను ఉపసంహరించడంలో తప్పేమీలేదనీ, శాసనధిక్కారులకు సాధారణ పౌరుడికిచ్చే హక్కులు లభించజాలవనీ అన్నాడు.

కేంద్రప్రభుత్వాన్ని రాష్ట్రానికి ఇతోధిక ధనసహాయం చేయవలసిందిగా అడుగకూడదా అన్నప్రశ్నకు, కేంద్రప్రభుత్వాన్ని అడిగేముందు రాష్ట్రం తన సహజ సంపదలను అభివృద్ధిచేసుకొని వినియోగించుకోడానికి ప్రయత్నించాలని హైదరీగారు జవాబు చెప్పారు.

ఢిల్లీకి కాంగ్రెసు నాయకుల పునరాగమనం

న్యూఢిల్లీ, మే 26 : శ్రీమతి సరోజినీ దేవి ఇవాళ ప్రొద్దున గాంధీమహాత్ముని సందర్శించింది. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ డెహ్రాడూన్ నుంచి ఇవాళ ప్రొద్దునే ఢిల్లీకి తిరిగివచ్చాడు. వచ్చినవెంటనే గాంధీజీని సందర్శించి దాదాపు ఒక గంట సేపు సంభాషణలు జరిపాడు. రాష్ట్రపతి ఆచార్య కృపలానీ, పంజాబ్ కాశ్మీర్‌ల పర్యటనానంతరం న్యూఢిల్లీకి ఇవాళ తిరిగి వచ్చాడు.

శ్రీమతి సుచేత కృపలానీ కాశ్మీర్‌కు రాష్ట్రపతివెంట వెళ్లి ఆక్కణ్ణుంచి, రావల్పిండికి తిరిగివచ్చినది. అక్కడ ఆమె కాందిశీకుల సహాయార్థం పనిచేస్తున్నది.

రక్షణశాఖా సభ్యుడైన సర్దార్ బలదేవ్ సింగ్‌గారు కూడా లహోర్‌నుంచి ఇవాళనే ఢిల్లీకి తిరిగివచ్చారు.

ఢిల్లీ, మే 16 : రాజప్రతినిధి ఇవాళ ప్రొద్దున లెఫ్టినెంట్ జనరల్ సర్ ఆర్థర్ స్మిత్‌ను తన భవనంలో కలుసుకున్నాడు. ఇవాళ ఎమ్. ఏ. జిన్నాగారునూ, మిస్ జిన్నాయున్నూ, రాజప్రతినిధితో భోజనం చేశారు.

ఏలూరు జూట్ మిల్లులో తిరిగి సమ్మె

ఇద్దరు కార్మికనాయకుల అరెస్టు

ఏలూరు, మే 27 : ఇటీవల బర్తరఫ్ చేసిన 11 మంది కార్మికులను తిరిగి పనిలో చేర్చుకొనలేదనే హేతువుపై ఏలూరు జూట్‌మిల్లు కార్మికులు తిరిగి నిన్నటి నుంచి సమ్మె ప్రారంభించారు.

క్రమవర్తనకు కట్టుబడివుండలేదని పై 11 మందిని ఇదివరలో మిల్లు యజమానులు పనిమంకి తొలగించారు.

మద్రాసు ప్రభుత్వపు కార్మికశాఖ కమీషనరు ఈ తగవును విచారించి పై కార్మికుల బర్తరఫు విషయంలో ప్రభుత్వంజోక్యముచేసుకో రాదని నివేదించారు.

సమ్మె సాగుతున్నప్పటికీ మిల్లు ఇంకా పనిచేస్తూనేవున్నది. నిన్న మిల్లులో పనికి 284 మంది కార్మికులు హాజరైనారు.

ఈ సమ్మెసందర్భంలో పోలీసువారు నిన్న కార్మికసంఘనాయకులుటి. అప్పలస్వామి, కనూరి గంగరాజుగార్లను అరెస్టు చేశారు. మిల్లువద్ద పోలీసు కాపలా వున్నారు.

సిమ్లా సమీపంలో దవానల ప్రజ్వలనం

పాటియాలా వేసంగి నివాసానికి ప్రమాదం

సిమ్లా, మే 25 : పాటియాలా మహారాజుగారి వేసంగి నివాసమైన చెయిల్ పట్టణం, ఆ చుట్టుపక్కల ఏర్పడిన దవానల జ్వాలలవల్ల చాల ప్రమాదస్థితిలో వున్నది. ఈ పట్టణం సిమ్లాకు నిలువుగా గీతగీచినట్లు కొలిస్తే 9 మైళ్ల దూరంలో వుంటుంది. నాలుగురోజులనుంచి ఈ దవానలం చెలరేగుతూ వున్నది. పడిపోయిన చెట్లు, ఎండుఆకుల మూలంగా మంటలు విపరీతంగా విజృంభించి చాలాదూరం వరకూ కనపడుతున్నవి. పట్టణంలోని ఏ డెనిమిదివేల ప్రజలు నిశ్శ్రమయత్నం చేస్తున్నప్పటికీ మంటల నార్పలేక పోతున్నారు. విశ్రాంతి తీసుకొనుటకు పట్టణాన్ని విడిచిపెట్టివెళ్లిన మహారాజా ఈ వార్తవిని అత్యాతురంగా తిరిగివచ్చాడు.

ప్రతి పోలీసూ, ప్రతి సైనికుడూ, శక్తివున్న ప్రతి మగవాడూ మహారాజు పర్యవేక్షణకింద మంటలతో పోరాడుతున్నారు. స్వకేమాన్ని లెక్కచేయకుండా స్వయంగా గొడ్డలితీసుకుని ఎక్కడ మంట లెక్కువగాఉంటే అక్కడికి పరుగెత్తి మహారాజు మంటల నార్పుతున్నాడు. 20 మైళ్ల వైశాల్యంగల ప్రదేశంలో మంటలు వ్యాపించివున్నవి.

పట్టణంలోని ఇళ్లన్నీ కొయ్యతో నిర్మించినవి కావటంలో మరీ పరిస్థితి క్లిష్టంగావున్నది.

ఇంతవరకూ ఎంత నష్టం కలిగిందో తెలియటంలేదు.

దేశవిభజన సర్వానర్థదాయకం

గాంధిజీ సోషలిస్టు నాయకుల ఏకాభిప్రాయం

[ఆంధ్రపత్రిక విలేఖరి]

న్యూఢిల్లీ, మే 25: సోషలిస్టు నాయకులు జయప్రకాశ నారాయణ, శ్రీమతి కమలాదేవి చట్టోపాధ్యాయ, రామమనోహర లోహియా, అరుణ అసఫారీ, రావు సాహెబ్ పట్వర్ధన్, అశోకమెహతా, పురుషోత్తమ త్రికందాసు గారలు ఈ మధ్యాహ్నం గాంధిజీతో 2 గంటల సేపు సంప్రతించారు. మహాత్ముడు ఢిల్లీచేరగానే ఈ సమావేశం ప్రారంభమైంది. దేశవిభజన సమస్యే వీరు ముఖ్యంగా చర్చించారు. దేశాన్ని విభజించడం ఏమాత్రం పనికిరాదనే అభిప్రాయంతో ఇటుసోషలిస్టు నాయకులు, మహాత్ముడుకూడా సంపూర్తిగా ఏకీభవించారు.

దేశ విభజనవల్ల హిందూముస్లిం సమస్య పరిష్కారం కాదనీ, ఆంక్షమాత్రంచేత కాంగ్రెస్ ముస్లింలీగులమధ్య రాజీ కుదరదనీకూడా వీరు తమ చర్చలలో ఉద్ఘాటించుకున్నారు. హిందూస్థాన్, పాకిస్థాన్ అనే రెండు ప్రత్యేక స్వతంత్ర రాజ్యాలను స్థాపించినందువల్ల హిందూ ముస్లిం విభేదాలు ఎక్కువై దేశంలో అంతర్యుద్ధం సంభవించవచ్చునని వీరు స్పష్టంగా అభిప్రాయపడ్డారు.

పంజాబు, బెంగాల్ రాష్ట్రాల విభజనకు తాను సమ్మతించబోవడం లేదని లీగ్ అధ్యక్షుడు జిన్నా ఖండితంగా చెబుతూనే వున్నాడనీ, అంతేగాక పూర్వ, పశ్చిమ పాకిస్థాన్ ప్రాంతాలను కలుపుతూ నడవసైతం కావలెనని కోరుతున్నాడనీ, వీటన్నిటివల్లా దేశవిభజన అతి అనర్థదాయకమని వీరు తమ వాదనను బలపరుచుకున్నారు.

ఏ స్వరూపంలో నైనప్పటికీ దేశవిభజన పనికిరాదనే ఉద్యమాన్ని నడపడానికి సర్వశక్తులను సమీకరించే ఉద్దేశం ఈ సోషలిస్టు నాయకులకు వున్నట్లు స్పష్టపడుతున్నది. ఈనాడు జరిగిన సమావేశ ఫలితంగా ఇటు గాంధిజీ, అటు సోషలిస్టులు దేశవిభజనకు ప్రతికూలంగా ఏకోన్ముఖ ప్రచారం సాగించడానికి ఒకఒప్పందం ఏదైనా చేసుకుంటారో లేదో ఇప్పుడప్పుడే చెప్పలేము.

సోషలిస్టు నాయకులు, గాంధిజీ మరొకసారి సమావేశం కావచ్చు. ఉత్తరోత్తరా జరిగే సమాలోచనలలో తమ కార్యవిధానాన్ని వీరు నిర్ణయించుకుంటారు.

జూన్ 2 న ఐక్యభారతదేశ దినోత్సవం

బొంబాయి, మే 25 : జూన్ 2 వ తేదీన 'ఐక్య భారతదేశ' దినోత్సవం జరిపి దేశవిభజనోద్దేశానికి ప్రజాభిప్రాయాన్ని ప్రతికూలం చేయవలసిందని ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు సర్దార్ శార్దూలసింగ్ కవీషర్, రూయికర్, పండిత శీలభద్రయాజీ గారలు విజ్ఞప్తి చేస్తున్నారు.

చేనేత మజూరీ నిర్ణాయక సంఘం

చెన్నపురి, మే 26: చెన్నరాష్ట్రంలో చేనేత కార్మికుల వృత్తి స్థితిగతులు వారి వేతనాలు మొదలైనవాని విచారించుటకు గాను మద్రాసు ప్రభుత్వం ఒక విచారణ సంఘమును స్థాపించ నిశ్చయించిందని ప్రకటించింది. విచారణ పూర్తిఅయేలోగా కార్మికులెవరూ సమ్మెచేయరాదని ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.

జూన్ 2 సభలో తనఇష్టప్రకారంవ్యవహరించడానికి వైస్రాయికి అధికారం

మౌంట్ బాటన్ భారతదేశానికి బయల్దేరేముందు తిరిగి మంత్రులతో గోష్ఠి

రాయిటర్ రాజకీయవిలేఖరి ఫ్రేజర్ వైటన్ ఇలా వ్రాస్తున్నాడు :

లండన్, మే 26 : రాజప్రతినిధి వైకౌంట్ మౌంట్‌బాటెన్ భారతదేశానికి ఈవారం బయలుదేరేముందు అధికారదత్తత కార్యక్రమాన్నిగురించి సమాలోచనలు జరపడానికి జూన్ 2 వ తేదీన ప్రారంభం కానున్న భారతీయనాయకుల సమావేశంలో, తనకు యుక్తమని తోచిన విధాన స్వతంత్రించి వ్యవహరించడానికి వీలుగా ఆయనకు విశేషమైన అధికారాలు ఇవ్వబడతవని బ్రిటిష్ రాజకీయవర్గాలు భావిస్తున్నవి. రాజప్రతినిధి మరికొన్ని గంటలలో భారతదేశానికి బయలుదేరుతాడనగా, భారత రాజకీయ ప్రవీణులైన మంత్రివర్గ సభ్యులకున్నూ రాజప్రతినిధికిన్నీ ఆఖరుసారి మరో పర్యాయం సమావేశం జరుగుతుంది. ఈ అంత్యసమావేశం వచ్చే 48 గంటలలోపుగా జరగవచ్చు ననుకుంటున్నారు.

అధికారస్వీకారం చేసింది లగాయతూ, భారతదేశ వ్యవహారనిర్వహణలో తాను ప్రదర్శిస్తూ వచ్చిన వాస్తవికదృష్టివల్లనూ చాకచక్యమువల్లనూ రాజప్రతినిధి బ్రిటిష్‌ప్రభుత్వముయొక్క విశ్వాసగౌరవాలను చూరగొన్నాడు. రాజప్రతినిధిమీద బ్రిటిష్‌ప్రభుత్వానికి నెలకొన్న ఈ దృఢవిశ్వాసం ఇప్పుడు జరుగనున్న అంత్యసమావేశంలో కూడా పునరుద్ఘాటించబడుతుందని నిస్సంశయంగా చెప్పవచ్చును. బ్రిటిష్ మంత్రివర్గంలోని భారతవ్యవహార నిపుణులలో కార్యక్రమం అంతా వెళ్లబోయేముందు మళ్లీ ఒక పర్యాయం సమీక్ష చేయవలెనని రాజప్రతినిధి అభిలషించవచ్చుననే అభిప్రాయంతో ప్రధానమంత్రి క్లెమెంట్ ఆట్లీ రేపు టెంపర్‌పార్టీ సమావేశంలో తన ఉపన్యాసం కాగానే మార్గేట్‌నుంచి లండన్ బయలుదేరి రావడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నాడు. అవసరమైతే రాజప్రతినిధి ప్రభృతులు క్లెమెంట్ ఆట్లీని రేపు సాయంత్రానికి ఆయన అధికారనివాసంలోనే కలుసుకోవచ్చును; సహకారసంఘ సమావేశంలో పాల్గొంటున్న ఒక్క ఏ. వి. అలెగ్జాండర్ తప్ప మంత్రివర్గంలోని మిగతా భారతవ్యవహార ప్రవీణులందరూ రేపటి సంప్రతింపులకు హాజరుగా ఉంటారు. బహుశా అలెగ్జాండర్‌గారు కూడా వస్తే రావచ్చును.

లండన్లో రాజప్రతినిధి అమాత్యవర్గంతో జరిపిన సంభాషణలవల్ల, ఆయన ప్రతిష్ఠ మరింత వన్నెకెక్కిందన్న విషయం అందరికీ తెలిసిందే. సంభాషణలు వడివడిగానూ సాఫీగానూ జరిగిపోయినవి; రాజప్రతినిధికీ మంత్రివర్గానికీ అభిప్రాయభేదాలు ఏర్పడి ఉండడంచేతనే, ఆయనను బ్రిటిషుప్రభుత్వం ఇంటికి పిలిపించిందని లోగడ బయలుదేరిన వాదు ఎంత నిరాధారమైనదో మనం దీనినిబట్టే ఊహించవచ్చును.

భారతదేశ పరిస్థితియెడ లార్డ్ మౌంట్‌బాటెన్ అవలంబించిన నిర్దిష్ట అసందిగ్ధ వైఖరి బ్రిటిషుప్రభుత్వానికి చాలా నచ్చిందని అనుకుంటున్నారు. భారతదేశపరిస్థితిలో అంతర్నిహితమయియున్న ప్రమాదాలను ఆయన గ్రహించలేకపోలేదు. యుద్ధకాలంలో ప్రాగ్దక్షిణ ఆసియాలో తాను సర్వసేనానిత్వం వహిస్తున్నప్పుడు విశిష్టమైన ఏకార్యదీక్షవల్లనూ, స్థిరసంకల్పముచేతనూ పేరుప్రఖ్యాతులు గడించాడో, ఆ కార్యదీక్షతోనూ ఆస్థిరసంకల్పంతోనే నేడు మౌంట్‌బాటెన్, భారతసమస్యా పరిష్కారానికి పూనుకున్నాడన్న విషయం విస్పష్టం. లార్డ్ మౌంట్‌బాటెన్ భారతీయనాయకులకు తాను సమర్పించవలసిన కార్యక్రమ పథకముయొక్క అంతిమ ముసాయిదాను తీసుకొని ఈ వారం భారతదేశానికి బయలుదేరుతాడు. ఈ పథకం బ్రిటిషు ప్రభుత్వముయొక్క ఆమోదం పొందింది; బ్రిటిషు ప్రతికూల పక్షనాయకులకూ అధినివేశరాజ్యాలనాయకులకూ ఈ పథకాన్ని లోగడనే వెల్లడించడమైనది.

జూన్ 2 వ తేదీన భారతనాయకుల సమావేశానికి లార్డ్ మౌంట్‌బాటెన్ ఇవ్వనున్న సందేశాన్ని ఒక్కవాక్యంలోకుదించి చెప్పవచ్చును; అదేమంటే:—

"అంత్యనిర్ణయాలను జరూరుగా చేసివేయడం అగత్యం; అయితే ఇది భారతదేశం చేయవలసినపనేగాని బ్రిటన్ చేయవలసినపని గాదు."

లార్డు మౌంట్‌బాటెన్, చీఫ్ ఆఫ్ స్టాఫ్ అయిన జనరల్ లార్డు ఇస్మే రాకతో ఢిల్లీ లండన్‌లమధ్య మొన్నటి ఈ ప్రత్యక్ష సంప్రతింపులు ప్రారంభమైనవి. ముఖాముఖిగా ఉత్తరోత్తరాకూడా ఢిల్లీ లండన్ల మధ్య ఇటువంటి సంప్రతింపులు జరుగుతూ ఉండవచ్చునని అధికారరీత్యా లోగడనే సూచించబడినది. భారతనాయకుల సమావేశంలో ఏవిధమైన నిర్ణయాలు జరిగినప్పటికీ, బ్రిటిషు ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు ముఖాముఖిగా ఇలా సమాలోచనలు చివరివరకూ జరుగుతూనే ఉంటవని ఊహించడమౌతున్నది.

అయితే, అధికారదత్తతకు సంబంధించిన కార్యకలాపాలలో నిరంతరం నిమగ్నుడు కావలసిన రాజప్రతినిధి ఆసన్న భేటీలలో స్వయంగా మళ్లీ ఇంకొకసారి లండన్ రావడం పడుతుందా అన్నది ఇప్పుడు అప్పుడే చెప్పడం అసంభవం.

బ్రిటిష్ మంత్రుల ఏకగ్రీవ నిర్ణయం

[అమెరికన్ యునైటెడ్ ప్రెస్]

లండన్, మే 26 : భారతదేశ పరిపాలనాధికారాన్ని ఏపద్ధతిన భారతీయులపరం చేయవలెనేవిషయమై బ్రిటిషు మంత్రివర్గ సభ్యులలో కొంత భేదాభిప్రాయ మేర్పడినప్పటికీ, సాధ్యమైనంత త్వరలో అధికారాన్ని భారతీయులపరం చేయడం అవసరమనే విషయమైమాత్రం వారందరూ ఏకగ్రీవంగా ఒప్పుకుంటున్నట్లు ఇక్కడి విషయజ్ఞులు తెలియజేస్తున్నారు. అధికారాన్ని త్వరలోనే భారతీయుల హస్తగతం చేయకపోయినట్లయితే, భారతదేశంలో తమకు మిగిలే అధికారాలు కొద్దీ, నిర్వహించవలసిన బాధ్యతలు ఎక్కువఅయే ప్రమాదం వున్నదని బ్రిటిషువారు అవగాహన చేసుకున్నారు.

వైస్రాయి మౌంట్‌బాటెన్ బ్రిటిషు మంత్రివర్గసభ్యులతో ఈ మంగళవారం నాడుకూడా సంప్రతింపులు జరపబోతున్నాడు. రేపు జూన్ 2 వ తేదీన ఢిల్లీలో జరిగే సమావేశంలో భారతదేశ నాయకులు అమాత్యపథకాన్ని నిరాకరించి దేశవిభజనకు ఆమోదించినట్లయితే, అధికార ప్రదానానికి ఏపద్ధతిని అనుసరించవలెననే విషయాన్ని ఈ మంగళవారం నాడు వైస్రాయి మౌంటుబాటెను, బ్రిటిషుమంత్రులు చర్చిస్తారు.

అమాత్యపథకాన్ని ఆమోదించడమే సమస్యాపరిష్కారానికి ఉత్తమమార్గమని వైస్రాయి భారతనాయకులకు నచ్చచెప్పడానికి మరొకసారి ఆఖరు ప్రయత్నంచేసి చూస్తాడు. భారతదేశం స్వతంత్రరాజ్యమవుతున్నదని ఆచరణలో చేసి చూపిస్తేగాని భారతనాయకులందరికీకూడా నమ్మకం కుదరదని వైస్రాయి బ్రిటిషు మంత్రులను స్పష్టపరిచాడు.

అధికారాన్ని ఎవరి హస్తగతం చేయడం అవసరమో కూడా ముందుగానే తేల్చుకోవడం అవసరమనీ మౌంట్ బాటెన్ తెలియజేశాడు. అధికార ప్రదానానికి సంబంధించిన మిగతా విషయాలన్నిటినీ పరిష్కరించుకోవలసిన బాధ్యతను భారతీయులమీదే వదలివేసిన ఉత్తర హిందూస్థానంలో ఉభయపక్షాలమధ్య సంపూర్ణ అరాజకం, సంఘర్షణ తప్పదనికూడా వైస్రాయి వ్యక్తంచేశాడు.

రేపు బుధవారంనాడు లార్డ్ మౌంట్‌బాటెన్ ఇండియా కార్యాలయానికి వెళ్లి దీర్ఘసమాలోచనలు జరపదలిచాడు. దేశవిభజనకు భారతీయులు సుముఖంగా వుంటే అధికార ప్రదానం విధానం ఎలా వుండవలసిందీ ఆలోచిస్తారు.

ఇండియా కార్యాలయంలో జరిగే సమాలోచనలలో పాకిస్థాన్, హిందూస్థాన్లలో ఏయే భాగాలను చేర్చవలెననే అంశాన్ని ప్రజాభిప్రాయం తీసుకొనడం ద్వారా తేల్చడం అవసరమా లేదా అనే విషయాన్ని ఆలోచిస్తారు. పశ్చిమోత్తర రాష్ట్రాన్నీ, ఈశాన్య సరిహద్దునవున్న అస్సాంరాష్ట్రాన్ని ప్రజాభిప్రాయం ద్వారానే పాకిస్థాన్‌లోగాని, హిందూస్థాన్‌లోగాని చేరుస్తారని అభిజ్ఞ వర్గాలవారు అభిప్రాయపడుతున్నారు.

భారతదేశ సైన్యవిభజన ప్రసక్తి ఇప్పుడురాదు. జాతీయ రక్షణవిధానం విషయంలో భారతనాయకులు ఇదమిత్థమని తమ అభిప్రాయాలను చెప్పేవరకూ ఈవిషయమై ఏమీ చర్చించకూడదని బ్రిటిషు మంత్రివర్గం నిర్ణయించింది. లార్డు మౌంట్‌బాటెన్ ఈ గురువారంనాడే భారతదేశానికి ప్రయాణమై వెళ్లుతున్నాడు. ఈలోపుగా బ్రిటిషు మంత్రివర్గ సభ్యులందరి సమావేశం జరిగే సూచనఏమీలేదు. ప్రస్తుతం మార్కెట్ పట్టాంలో జరుగుతున్న కార్మికపక్ష సమావేశంనుంచి బ్రిటిషు ప్రధాని అట్లీ ఈ మంగళవారంనాడు లండన్‌కు తిరిగి వస్తున్నాడు. వైస్రాయి ప్రయాణంగాక పూర్వమే ప్రధాని అట్లీ ఆయనతో ఆఖరుసంభాషణ జరుపుతాడని తెలుస్తున్నది. ఇక్కడ లండన్ సంభాషణల వైఖరి ఈవిధంగావుంటే, అక్కడ భారతదేశంలో నెహ్రూ ప్రభృతులు అఖండ భారతదేశమే సర్వదా కాంగ్రెస్ లక్ష్యమని ఒకటికి రెండుసార్లు ఉద్ఘాటిస్తున్నారు.

నెహ్రూ ఆంతరంగిక ప్రతినిధి వి. కే. కృష్ణమీనన్‌గారు ఈ బుధవారంనాడు మాస్కోకు పట్టణానికి వెళ్లుతున్నారు. పార్టీ సమావేశానికి హాజరవుతున్న బ్రిటిషుమంత్రులతో సమాలోచన జరపడమే కృష్ణమీనన్‌గారు మాస్కోకు వెళ్లడంలో ఉద్దేశమై వుంటుంది.

బ్రిటన్ విదేశీమంత్రి ఎర్నెస్ట్ బెవిన్‌ను కృష్ణమీనన్‌గారు ముఖ్యంగా కలుసుకుంటారు. బ్రిటిషు విదేశీమంత్రి బెవిన్ గత శుక్రవారం నాడు జరిగిన బ్రిటిషు మంత్రివర్గసమావేశంలో పాల్గొనలేదు. ఆనాటి సమావేశంలో భారతీయుల స్వకు సంబంధించిన ప్రధాన నిర్ణయాలను చర్చించడం జరిగింది. అధినివేశ వలోదాగల అవిభక్త భారతదేశస్థాపన ఒక్కటే పరిష్కార మార్గమని బెవిన్ విశ్వాసం. బెవిన్ పలుకుబడిని ఎంతవరకు వీలైతే అంతవరకూ ఉపయోగించి, మతరీత్యా విధజనజరిగి విడిపోయే భారతదేశ భూభాగాన్ని సాధ్యమైనంతవరకు తగ్గించడానికి కృష్ణమీనన్‌గారు ప్రయత్నించవచ్చు.

కొత్త పథకాన్ని తయారుచేశారా?

లండన్‌వర్గాల ఊహ

[ఇండియన్ యునైటెడ్ ప్రెస్]

లండన్, మే 26 : వైస్రాయి భారతదేశానికి తిరిగి వచ్చినతర్వాత రాజకీయ నాయకులతో అమాత్యపథకాన్నే అంగీకరించవలసిందని, ఒకసారి చెప్పి చూస్తాడని ఇక్కడ అభిజ్ఞవర్గంలో తెలుస్తున్నది. నాయకులు దానికి ఒప్పుకొనకపోయినట్లయితే వైస్రాయి మరొక పథకాన్ని సూచిస్తాడనీ, ఆ కొత్తపథకం ముసాయిదా తయారైందనీకూడా తెలుస్తున్నది. అమాత్యపథకాన్ని నాయకులు జూన్ 2-వ తేదీ సమావేశంలో ఆమోదించినట్లయితే, అధికారదత్తతకు బ్రిటిషు ప్రభుత్వం సత్వరమే అనుసరించబోతున్న పద్ధతిని మౌంట్‌బాటెన్ ప్రకటిస్తాడు.

మౌంట్‌బాటెన్‌తోబాటు సర్ స్టాఫర్డ్ క్రిప్స్‌కూడా భారతదేశానికి రావచ్చునని ఒకవదంతి బయలుదేరింది. కాని, క్రిప్స్ గతసంవత్సరం మేలో మిగత ఇద్దరు బ్రిటిషుమంత్రులతోనూ కలసి చేసిన ప్రతిపాదనలు జిన్నా "వీటోలు"కు నిల్వలేకపోయినవి కాబట్టి, ఈసారి క్రిప్స్ భారతదేశం వళ్ళదని చాలామంది రూఢిగా నమ్ముతున్నారు. రాజకీయాధికారాన్ని భారతీయులపరం చేసినతర్వాత భారతదేశంలో ఒకసమిష్టి రక్షణసంఘం ఏర్పడుతుందనీ, దానికి మౌంట్‌బాటెన్ అధ్యక్షుడుగా వుంటాడనీకూడా తెలుస్తున్నది. సంఘానికి

పిల్ల గాయము తగిలిన బిడ్డను పట్టించెదరు

మంట, నొప్పి పుట్టించు విషనాశకము గల "టించర్ ఆయోడైన్" బదులుగా పుండ్లు కోతలు మొదలగు గాయములను శీఘ్రముగ నయముగ కాంతపఱచు విషనాశక "స్పిన్టాల్ డర్మాల్ పవుడర్"ను వాడండి.

ఈ ప్రశస్తమైన విషనివారకమగు దట్టు నుపయోగించినచో "టించర్ అయోడైన్" "మెర్క్యురోక్రోమ్" లను ప్రయోగించుటలో కాగల మంటలు కలుగవు.

"స్పిన్టాల్ డర్మాల్ పవుడర్" గజ్జి, చర్మములు రాచుకొనుట, విషపురుగుల కాటు, చెమటకాయలు, దురదలు, పాదములో మంటలు, వీట్ల చికిత్సలకు ప్రశస్తమైనది.

త్వరగా స్పిన్టాల్ డర్మాల్ పవుడర్‌ను కొని తయారంగనుంచు కొనుడి

ఖరీదు అట్టి మందు పావులలో దొరకును

సింటెటిక్ (ఇండియా) లిమిటెడ్

బొంబాయి 7. పె:- 42650.

లండన్ అడ్రసు: 128/129 పిడ్నైడ్ లండన్ ఇ.సి.2.

స్టాకిస్టులు: ఎం. జే. వోరా & కో. 423 కాల్బాదేవిరోడు, బొంబయి 2. హోల్‌డిస్ట్రిబ్యూటర్సు: దక్కన్: దక్కన్ డిస్ట్రిబ్యూటర్సు. లక్ష్మీరోడ్, పూనా 2. సెంట్రల్ యిండియా, సెంట్రల్ యిండియా డిస్ట్రిబ్యూటర్సు 44. రాందాగ్‌రోడ్. ఇందోరు. మద్రాసు: సెవెన్‌హిల్స్ హోల్‌డిస్ట్రిబ్యూటర్సు: మెసర్సు ఓరియంటల్ మర్కంటైల్ యేజన్సీ. 99-ఎ. ఆర్మీనియన్ వీధి. మద్రాసు.

ది సౌత్ ఇండియా ట్రేడ్ ఎక్స్పాన్షన్ కంపెనీ,

మానేజర్, బిల్డింగ్సు. 8 శంభుదాస్ వీధి. జి. టి. మద్రాసు.

సిద్ధముగానున్న స్టాకులనుండియు, రాబోయే స్టాకులనుండియు ఈ క్రింది సరుకుల నిచ్చుటకు వాగ్దానము చేయుటకు మేము సంతసించుచున్నాము.

మాప్రసిద్ధములైన క్రిసెంట్ బ్రాండ్ కాళీ, కాండ్ పైపు, ఇండియన్ సోడావాటరు సీసాలు, 8 మరియు 10 ఔన్సుల కెపాసిటీగలవి పోటీ ధరలకు యిచ్చుచున్నాము. ఆర్థంగము నొందుకుండుటకై మీకు కావలసిన సప్లయిలకు వెంటనే వ్రాయుడు.

గమనిక:—చౌకబారు అనుకరణల చూచి మోసపోకుడు.

ప్రీమియర్ లైఫ్ అండ్ జనరల్ ఇన్‌స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్

హెడ్డాఫీసు: "ప్రీమియర్ ఇన్‌స్యూరెన్సు బిల్డింగ్స్, మద్రాసు."

మోటారుబండ్ల స్వంతదారుల కొక విజ్ఞాపన

ప్రీమియర్ లైఫ్ అండ్ జనరల్ ఇన్‌స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్ మద్రాసు వారు మోటారు ఇన్‌స్యూరెన్సు ప్రారంభించి యిప్పటికొక ఏడాది అయినది. ఈ కంపెనీ మొదటి సంవత్సరములోనే స్వయముగా అద్భుతమగు విజయమును సాధించినది. 12000 లకు పైగా మోటారుబండ్లు ఇన్‌స్యూర్ చేయుటవల్ల ఏడాదికి రు. 8,00,000 ల ప్రీమియం ఆదాయము కలిగినది. ఈ కంపెనీని అభిమానించి, దక్షిణ భారతంలో "ప్రీమియర్"ను మోటారు ఇన్‌స్యూరెన్సు కంపెనీలలో ఆదర్శప్రాయముగా చేసినవారికి మా కృతజ్ఞతాభి వందనములు.

మా మోటార్ ఇన్‌స్యూరెన్సు పాలిసీహోల్డర్లను మావద్దనే వారి పాలసీలను పునరుద్ధరించి తమ ప్రేమాభిమానములను కొనసాగించవలసినదిగా వినయపూర్వక విజ్ఞాపించుచున్నాము. ఇంకా మోటారు ఇన్‌స్యూరెన్సుదారులకు, వారి బండ్లను మావద్దనే ఇన్‌స్యూర్ చేసుకొని ఈ దిగువ అధికసౌకర్యాలను గూడా పొందుమని మనఃపూర్వకముగా విజ్ఞాపించుచున్నాము.

తక్కువ ప్రీమియం !	వాయిదాల ప్రకారం చెల్లించుట!!	రు. 10,000 లకు ఉచిత అపాయపు ఇన్‌స్యూరెన్సు బెనిఫిట్ !!!

కావలెను

ఆకర్షణీయమైన మరతులకై ఏజంట్లు లేనిచోట్ల స్పెషల్ ఏజంట్లు కావాలి.

వివరములకు: ఎం. ఎస్. బసవరాజయ్య, జనరల్ మానేజరు.

జినాకాలిన్



యువతీ మణులకు

బహిష్టు సమయంలో కలుగు నొప్పి మొదలగు వ్యాధులు అనేక విధాలుగా మీ ఆరోగ్యాన్ని పాడుచేస్తవి. శరీర నిర్మాణం సరిగా పని చేయడానికి తగు జాగ్రత్త వహించండి. మీ డాక్టరుతో సంప్రదించండి. జినాకాలిన్, అటువంటి అన్ని వ్యాధులకు డాక్టర్లచేసిఫారసుచేయబడినది.

ప్రసిద్ధిపొందిన ఔషధ విక్రేతలందరి వద్దను దొరకును

మాస్య ఫార్పరర్సు:

TRINITY PHARMACEUTICALS (INDIA) LTD., MADURA.

'క్షుద్బాధవల్ల ప్రాచ్యఖండ దేశాలలో విప్లవప్రమాదం ఏర్పడవచ్చు'

భారతదేశ ఆహారసమస్యపై అంతర్జాతీయ సభలో అభ్యంకర్‌గారి విజ్ఞప్తి

సకాలంలో సప్లయిలు అందకపోతే రేషనింగ్ విధానమే భగ్నమవుతుందని హెచ్చరిక

వాషింగ్టన్, మే 26: ప్రస్తుతం ఇస్తున్న ఆహారం చాల తక్కువైనందుకుల్ల భారత ప్రజలు తమ రేషనింగ్ విధానాన్నే భగ్నంచేస్తారేమోననే భయంగలుగుతున్నదని అంతర్జాతీయ ఆహార సంఘపు సభలో ప్రత్యేక విజ్ఞప్తిచేస్తూ భారత ప్రతినిధి ఎస్. జె. అభ్యంకర్‌గారు తెలియజేశారు.

ఆహారపదార్థాలను అందచేసేవిషయంలో రాజకీయాలను ఎన్నడన్నది ఇకదు విజ్ఞప్తిచేశాడు.

సెప్టెంబరు నెలలోగా తగినంతగా సప్లైలు అందకపోతే, కనివిని ఎరుగని తీవ్రమైన క్షామాన్ని భారతదేశం ఎదుర్కోవలసివస్తుందని హెచ్చరిక చేశాడు.

భారతదేశంలోని ఆహారపదార్థాలన్నీ అయిపోతున్నవనీ, ఈ పరిస్థితుల్లో రేషనింగ్ విధానమే భగ్నంకావచ్చుననీ తెలియజేస్తూ, అభ్యంకర్‌గారు ఇలా అన్నాడు: "భారతదేశంలో రేషనింగ్ విధానం ఇప్పుడు ఉత్తమోత్తంగా పనిచేస్తున్నది. ప్రాచ్య ప్రపంచానికంతకూ ఇది ఆదర్శప్రాయంగా వున్నది. ఇదే కనుక భగ్నంకావటం తటస్థిస్తే, ప్రాచ్యఖండదేశాల్లోని విప్లవశక్తులన్నీ స్వైరవిహారంచేసే అవకాశంవున్నది. అందువల్ల ఈ పరిస్థితిని భారతప్రభుత్వ ఆహారశాఖకేగాక, అంతర్జాతీయ ఆహార సంఘానికికూడా ఒక సవాలుగా తీసుకోవాలి."

'దేశాల అవసరాన్నిబట్టి కాకుండా, రాజకీయ, వ్యాపారావసరాల్నిబట్టి ఆహారకోటాలను నిర్ణయిస్తే, అనర్థం కలగబోతున్నదని ఆహారసంఘంవారికి అభ్యంకర్ తీవ్రంగా హెచ్చరికచేశాడు.

జూలైలో జరగబోతున్న ఐరోపా ఆహార ధాన్యాలసభను సమర్థిస్తూ ఇలా అన్నాడు. "బ్లాక్‌మార్కెట్ అనేదాన్ని నశింపజేయాలి. ప్రతిదేశమూ తమకు పండే పంటను పూర్తిగా ఉపయోగించుకోవాలి. వారీఫని ఎంతబాగా చేయగలరో దాన్నిబట్టే అంతర్జాతీయ సంఘ సహాయం ఆధారపడుతుందని అయాదేశాల వారిని హెచ్చరించాలి. అన్ని పరిస్థితుల్లోనూ అన్నిదేశాలకూ నిష్పాక్షిక దృష్టితోనే సహాయం చేయవలసినదని భారతదేశం కోరుకుంది."

భారతదేశ ఆహారస్థితినిగురించి అభ్యంకర్‌గారు ఈ విధంగా తెలియచేశారు. "వాగ్దానం చేసిందిగాక అదనంగా 78,000 టన్నుల ధాన్యాన్ని జూన్, నెలలో అమెరికా పంపాలని భారతదేశం కోరుతున్నది. జులైనుండి సెప్టెంబరువరకూ ఏర్పాటు చేసిన 6 లక్షల టన్నుల ధాన్యపుకోటాను 9 లక్షలకు పెంచవలసిందనీ, ప్రతినెలా 3 లక్షల టన్నులు, అందులో 1,10,000 టన్నుల గోధుమలు పంపవలసిందనీ కూడా మాదేశం అర్థిస్తున్నది. భారతదేశానికి ఆహారాన్ని పంపవలసిందని వారినీ వీరినీ అడిగే లైసెన్సుకాదు మాకు కావలసింది. తన ప్రజలకు ఉపయోగపడేందుకు సమయానికి ధాన్యంరావాలి. ఆర్జెంటైనా, టర్కీ మొదలైన దేశాలనుండి ఎంత ధాన్యం సప్లయి అయేదీ సంశయాస్పదమైన విషయం. ఆసప్లయిలమీద భారతదేశం ఆధారపడవలసి వుండటం చాల శోచనీయం."

మదరాసు రేడియో

మే 29 తేదీ గురువారము

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 7-30 పి. వెంకటరమణశాస్త్రి 8-0 ఆంగ్లమున వార్తలు. 8-15 టాకీకార్డులు 8-30 యస్. రామమూర్తి (ఫిడేలు) మ॥ 12-30 వి. చంద్రా 1-0 మహిళా మండలి 1-30 ఆంగ్లమున వార్తలు. 1-40 రికార్డులు. 2-15 కే. అనంతాచార్యులు (వీణ) 2-45 పి. జే. గోవిందన్ రికార్డులు. సా॥ 4-0 యం. సి. నరసరాజు 5-30 యస్. కే. దొరస్వామిపిళ్లై (నాగస్వరం) 6-0 ఆంగ్లమున వార్తలు. 6-20 సి. యస్. లలితా, సి. యస్. కల్పకం 7-15 రికార్డులు రా॥ 7-45 ఆదర్శసన్నిహిత్యము (2) రాగము-భావము. శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ ప్రసంగం 8-0 ఆంధ్ర జానపదాలు 8-15 కే. యస్. మహాదేవన్ 9-0 ఆంగ్లమున వార్తలు. 9-40 రికార్డులు.

మదరాసు 2. ఉ॥ 7-10; మ॥ 2-5; సా॥ 7-15 తెలుగులోవార్తలు. సా॥ 6-30 గ్రామీణులకై తెలుగులో ప్రసారం. 7-30 జంత్రసమ్మేళనం 9-30 రికార్డులు.

తిరుచినాపల్లి

సా॥ 5-0 రా॥ 9-45 ఉమయాల్పుర. జి. కళ్యాణరామయ్యర్ 7-0 టి. యస్. రాజరత్నంపిళ్లై నాగస్వరం రికార్డులు 9-45 భీష్మప్రతిజ్ఞ (లిమిక్కములోపారికథ)

ఇండొనీషియా అమెరికా సంబంధాలు

డా॥ షరీర్ సూచన

బటేవియా, మే 25: అమెరికా ఇండొనీషియాల సంబంధాలు చాలముభావంగావున్నట్లు సుల్తాన్ షరీర్ ప్రకటించాడు. చైనా, ఇండియా, బ్రిటనుల మోస్తరుగా అమెరికా ఇండొనీషియాతో సరాసరి వ్యవహరించుటంలేదు. ఇండొనీషియా అధికారాన్ని అమెరికాగుర్తించివదని డచ్‌వారద్వారా తెలుసుకోవలసివచ్చిందన్నాడు.

ఈమధ్య కొన్నిసెల్లలో 19 సార్లు బ్రిటిషుకామన్వెల్తు సైన్యాల ఆక్రమణక్రిందవున్న భూమిలో అగ్నిప్రమాదాలు సంభవించినవి. భవననిర్మాణంలోని లోపాలవల్ల ఎలెక్ట్రిక్ తీగలు బయటపడటంవల్ల ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తున్నది. విద్రోహచర్య దీనికి కారణమని పుకార్లు లేగినవి కాని అది నిజంగాదు.

ఢిల్లీ చర్చి భవనములో ప్రార్థనలు

న్యూఢిల్లీ, మే 25: ఢిల్లీలోని అన్ని చర్చిల్లోనూ నేటిని ప్రార్థనాదినంగా గడిపారు. భారతదేశపు రాజకీయ సమస్యా పరిష్కరణకొరకు ఈ నైతిక సహాయాన్ని చేయవలసినదిగా భారత క్రైస్తవ నాయకులుచేసిన హెచ్చరిక ననుసరించి ఇది జరిగింది.

తాత్కాలిక ప్రభుత్వ రవాణాశాఖ సభ్యులు డా॥ జాన్ మత్తియ్, వారి సతీమణి ఈ ప్రార్థనకు హాజరైరి.

భారతదేశంలో కమ్యూనిజం వ్యాప్తి

సమ్నర్ వెల్స్ ప్రసంగం

కెప్టెన్ పార్సన్స్

వాషింగ్టన్, మే 25: కమ్యూనిజం ఈ మధ్య భారతదేశంలోని పిల్లలన్నితిలోనూ బలం సంపాదించిందనీ, గ్రామసీమల్లోకూడా త్వరితంగా వ్యాపిస్తున్నదనీ, మాజీ అమెరికన్, ఆంతరంగిక సహాయమంత్రి సమ్నర్ వెల్స్ రేడియోలో ఉపన్యసించాడు.

భారత స్వాతంత్ర్యానికి నిర్ణయించిన గడువుతర్వాతకూడా బ్రిటిషు సైన్యాన్ని భారతదేశంలో వుంచవలెనని కొందరు భారతనాయకులు సూచించటం గమనింపతగిన అంశమని ఆయన అన్నాడు: పూర్తి స్వాతంత్ర్యంకన్నా డొమినియన్, స్టేటసే వాంఛనీయమని కొన్ని భారతీయవర్గాలూ, కొందరు నాయకులు తలంచటం కూడా గమనింపతగిందే. ఇలాంటి సూచనలన్నీ తాత్కాలికంగా ఉపకరిస్తవేమో కాని భారతసమస్యను శాశ్వతంగా పరిష్కరించలేవు. ఈ నాయకులు తమవర్గాలకన్నా భారతదేశాన్ని అధికంగా పరిగణిస్తే తప్ప, అమెరికా సంయుక్తరాష్ట్రాలవంటి సమాఖ్యలో చేరటానికి అంగీకరిస్తే తప్ప, భారత సమస్యను శాశ్వతంగా పరిష్కరించటానికి ఆస్కారం లేదు' అని ఆయన అన్నాడు.

జపానులో అగ్ని ప్రమాదం

టోకియో, మే 25: ఇవాకునీ (దక్షిణ జపాన్)లో సంభవించిన గొప్ప అగ్ని ప్రమాదంవల్ల ఇద్దరు బ్రిటిష్ కామన్వెల్తు ఉద్యోగులు మరణించారు. దీనివల్ల కామన్వెల్తు ఎయిర్ గ్రూప్‌వారి ఆఫీసర్ల భోజనశాల తగలబడ్డది.

ఆస్ట్రేలియాకు తిమ్రేడ్ కమిషనర్‌గా వెళ్లిన కౌంట్ బెల్ సింగపూరుకు వెళ్లినందుకు షరీర్ ఆశ్చర్యపడ్డాడు. ఆస్ట్రేలియా ప్రభుత్వమునిన్ని అంగీకరించలేదు. తమ ప్రభుత్వ మేదీ నిర్ణయించకముందే పరిస్థితులు తెలియజేసి వెళ్లిపోయినాడు. అని షరీర్ అన్నాడు.

'అది అసందర్భమైనది, హాస్యాస్పదమైనది, ఎన్నటికీ నెరవేరేది కాదు'

జిన్నాగారికోరికపై సర్దార్ పటేల్ వ్యాఖ్య

లీగ్ అధ్యక్షుని పరిభాష హిట్లర్ పరిభాషను పోలియున్నదని సింహళ పత్రిక విమర్శ



న్యూఢిల్లీ, మే 26: పాకిస్థాను తూర్పు ప్రాంతములను పశ్చిమప్రాంతములను కలుపనడవకావలెనని యిటీవల జిన్నాగారు కోరిన కోర్కె విపరీతమైనది; అసందర్భమైనది; కేవలము హాస్యాస్పదమైనది. ఎన్నటికి నెరవేరునదికాదుఅనితాత్కాలిక ప్రభుత్వ హోంశాఖ సభ్యుడు సర్దార్ వల్లభాయిపటేలుగారు నేడు ప్రకటించిరి.

నడవకావలెనను కోర్కె ఆచరణయోగ్యమైనదా? కాంగ్రెస్‌వారు దానికి అంగీకరింతురా? అని అమెరికను యునైటెడ్ ప్రెస్‌వారు సర్దారును తంతిద్వారా ప్రశ్నింపగా ఆయన యిట్లు సమాధానమొసంగెను.

"మహమ్మదీయేతర శత్రుప్రాంతము నుండా తమకు వేయిమైళ్ళపొడవుగల త్రోవయుండవలెనను భావము కేవలము విపరీతము, అసందర్భమునైయుండుట చేత అది అస్సే విచారింపవలసినది కాదు. నెరవేరునదన్నటికినికాదు ఇట్టి కోర్కె కోరుటవల్ల పాకిస్థాను స్కీములో ఆ స్కీమును ప్రతిపాదించిన యతనికి విశ్వాసము లేదని చెల్లడి యగుచున్నది."

స్వతంత్రపాకిస్థాను హిందూస్థానుతో ప్రమేయములేకుండా యితర రాజ్యములతో యేర్పాట్లు చేసికొను అవకాశమును గూర్చి మరియొకప్రశ్న వేయగా ఆయన యిట్లు చెప్పెను: "దేశరక్షణ, విదేశములతో సంబంధములనుగల అనువిషయములలో పాకిస్థాను హిందూస్థాను సమష్టిగా సంప్రదించి వ్యవహరింపవలసిన ఆవశ్యకతను జిన్నాగారు యిదివరకే అంగీకరించియున్నారు. ఈ కారణముచేత, హిందూస్థానితో సమాలోచనలు జరుపకుండా విదేశములవారికి సౌకర్యము లొసంగుటగాని, ఇతరదేశములతో యేర్పాట్లుచేసికొనుటగాని దురూహ్యము. ఇట్టినిర్ణయము ప్రతికూలమైనచర్య యని హిందూస్థాను వారు భావించెదరు."

కేవలము అసంగతమైన కోర్కె

బెంగుళూరు, మే 25: నడవ కావలెనని జిన్నాగారు కోరిన కోర్కె కేవలము అసంగతమైనదని రాజప్రతినిధి కార్యవర్గ మాజీ సభ్యుడు శ్రీ నరసింహరంజన సర్కారుగారు నేడు చెప్పిరి. "సంగతులు బీహారు అంగీకరించినగాని యిట్టి నడవ యేర్పడ వీలులేదు. ఇట్టి నడవను వారు జిన్నాకొసంగవలసినందుకు కారణము నాకు కనబడుటలేదు." అని సర్కారుగారు చెప్పిరి. యు. ప్రె.

'జిన్నాగారి నాజీ పరిభాష'

కొలంబో, మే 25: సిలన్ సైన్యపత్రిక ఈ క్రింది విధముగా వ్రాయుచున్నది:—

"నడవకై జిన్నాగారు కోరిన కోర్కె విపరీతమైనది. నడవ నేర్పరిచినందుకల్ల హిందూస్థానుకు అన్యాయము చేసినవారనుదురనట స్పష్టమే. ఏకీకృత సూడేటన్ మైనారిటీల నడవ విషయము. అన్నిదేశములవారు ఉపయోగించుకొనదగిన నగరముల విషయము హిట్లరు మాట్లాడుచుండెను. జిన్నాగారి రాజకీయ పరిభాష నాజీ పరిభాషను విశేషముగా పోలియున్నది. బెంగాలు, పంజాబులను విభజింపవలెనని హిందువులు కోరుచుండుట చేత దానికి ప్రతిగా. జేరమాను ఎత్తుగా ఈ కోర్కెను జిన్నాగారు కోరినా యను విషయము ముందుగాని తెలియదు. తన కోర్కెలను క్రమక్రముగా హెచ్చించి, జిన్నాగారు కాంగ్రెస్‌వారిని, హిందూస్థానవారిని ఆగ్రహతః చేసికొను స్థితికి నెట్టగోరుచుండవచ్చును. ఆ. ప్రె.

Are you afraid to look into the mirror?



మనోహరమైన ముఖశ్రీలనుగూడా మొటిమలు, వికారపరచును. మొటిమలు, మచ్చలు, పురిపిడికాయలు మున్నగువానిని పారద్రోలి సహజసౌందర్యమును నిలబెట్టుకొనుటకు స్వాతివారి 'పింపిల్‌క్యూర్' వాడుము.

PIMPLE Cure

SWATHI PRODUCTS LTD., MADRAS.

F.A.S. SP. 8.

ఏడు రూపాయలకు ఐదు గడియారాలు.

3 డిరిస్టువాచీలు

2 మ్యూట్ రిస్టువాచీలు

ఫ్యాన్సీ న్యూగోల్డు అందమైన ఆభరణములను వ్యాప్తిపరచుటకు పంపినివారు తమ కాతాదారులకు పైగడియారములను పుచితముగా పంచుటకు నిశ్చయించినారు. 4 జతల గాజులు డైమండ్ కట్, 2 వ్రేలి వుంగరములు బాంబే ఫ్యాషన్, ఒక జత టాపులు, ఒక లాకెట్ చెయిన్, ఒక పెట్టెలో అయిదు గడియారములతో 25 అందమైన బహుమతులు నేడుమూపాయలకే పంపబడును. ప్యాకింగు పోస్టేజి వగైరా రు 1-5-0 అవుతము.

గ్యారంటీ:—నచ్చకపోతే ఖరీదు వాపసు. ఇటువంటి అవకాశము అరుదుగా లభించును. మీ అడ్రసు స్పష్టముగా వ్రాయండి. 7(2-72)

American N. G. Co. (A.P.M.) P.B. 61, Lahore.

SAKTIS

మృతసంజీవని సుర

ఏ వయస్సుగలవారికీ చాలకాలమునుండి వాడబడుచున్న బలవర్ధకౌషధం.

అధ్యక్షుడు మధురబాబుగారి శక్తిఔషధాలయము. డక్కా. ఆయుర్వేదములో అగ్రగణ్యులు. స్థాపితము 1901. మద్రాసు బ్రాంచి: 157. బ్రాడ్వే. జి. టి. మదరాసు.

జనకోటి యొక్క నోటి ఆరోగ్యం



కొరకు ఎక్కడ: కలాపి స్టోర్సు బొంబాయి 2

ఆర్యన్ బ్రష్ కంపెని, దాదరు, బొంబాయి

IODISAL అయోడిసాల్

(రక్తశుద్ధి ఔషధం)

రక్తశుద్ధిచేస్తుంది. విశేషసాధనగా పనిచేసి, నరాలను సక్రమస్థితిలో వుంచుతుంది. గనేరియా, కీళ్లవాతం, తుంటినొప్పి, తామర, కురుపులు, చిడుము మున్నగువాటిమూలంగా కలుగు చర్మవ్యాధులను నివారిస్తుంది.

వెల సీసా ఒకటికి రు. 2/-

ఎల్లచోట్ల లభిస్తుంది

ఉత్పత్తిదారుడు

THE SOUTH INDIAN MFG., CO., MADURA

ఏజంట్లు: రాజా డ్రగ్ స్టోర్సు, నైనియప్పనాయక్ వీధి. మద్రాసు. 3.
సీతారామ జనరల్ స్టోర్సు. బెజవాడ. సికింద్రాబాదు, బరంపురం. మదురై.
గిరిజా మెడికల్ స్టోర్సు. బెంగుళూరు సిటీ.
ఎం. ఓ. ఎ. గని అండ్ కంపెనీ. 96 దదాంరోడు, పోర్టు, కొలంబో (సిలోనుకు యేజంట్లు)

మదరాసు ధరలు

మదరాసు, మే 27:

వేరుసెనగ: (531 పా 1-కి ఎక్సు కోస్టా -గిడ్డంగులు) మెషిన్ (సేల్స్ టాక్సులో సహా) పప్పు బజారు 140-0-0 ఆఫీసు 141-0-0.

వేరుసెనగనూనె: ఇంగ్లీషుకాండి (500 పౌనుగలది. 1-కి కెక్కురకం.

ఎక్సుపెల్లర్ సేల్స్‌టాక్సులో సహా) మదరాసు, వెల 290, 300.

జూలై, ఆగస్టు, సెప్టెంబరు డాయిదా 302-0-0. టెంకాయనూనె 38 పౌను గల డబ్బా...

అముదం మిల్‌డిలెవరి ఎక్సుపెల్లర్ పర్ ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది రు. 385-0-0.

పంచదార

1½	అండర్ శీతాసరీ	రు. 50-2-8
2	,, సూపర్ ఫైన్	65-4-6

బంగారు - వెండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు పవరను 1-కి ఎక్సైజ్డ్ జుమ్మ వెల 71-12-0 పేట్లాబంగారు తులం 110-6-0 మూసబంగారు 109-4-0 సీమ వెండి తులం 100-కి (రెడి) 166-8-0 తులం వెండి 1-కి 1-11-6.

న్యూ యార్కు దూది

న్యూయార్కు, మే 26: జూలై 33 99/34 00 అక్టోబరు 29 69/29.69 డిశంబరు 28.78/28.79 జనవరి 28.32/28.32 మార్చి 28.33/28.33 మే 27.92/27.92 జూలై 27.22/27.22 అక్టోబరు 24.65/24.65.

మిడ్లింగ్ హోజరు	36.49
అక్టోబరు (గరిష్ఠధర)	29.85
(కనిష్ఠధర)	29.58

అక్టోబరు వాయిదా ధరలు

నేటిప్రారంభం వెల	29.74
,, ముగింపు వెల	29.69

రు. 500 బహుమతి

1. వశీకరణ యంత్రము:— ఈ యంత్రమును ధరిస్తే శత్రువులుగూడా వశులగుదురు ఖరీదు, వెండికి రు. 3/- అచ్చమైన బంగారం రు. 10/- రాగిది రు. 2/-

2. లక్ష్మీయంత్రము:—దుష్టగ్రహాలను తొలగించి నిరుద్యోగులకు ఉద్యోగాన్నీ, ఉద్యోగస్థులకు ప్రమోషను, వ్యాపారంలోలాభము, లాటరీలో విజయము మొదలైనవన్నీయిచ్చి అదృష్టవంతులుగాచేస్తుంది. ఖరీదు వెండిది రు. 3/- అచ్చమైన బంగారుది రు. 10/- రాగిది రు. 2/-

ఇది అబద్ధమని ఋజువు చేయువారికి రు. 500 బహుమాన మివ్వబడును. 6a(2-72)

Prof. Bengal Mesmerism House
Hoshiarpur. (A. P. M.)

ప్రజాదరణ పొందిన మా "పిరోజ్" స్నోపౌడరు అనుకరణములను చూచి మోసపోకుడు.

ఈ రివాల్వరును గురించి వేరే చెప్పవలసిన దేమియులేదు. ఇది అసలు అమెరికన్ పిస్తోళ్ళతో సరిహద్దుగా ఆడుగుళ్ళ ఆటోమాటిక్ రిపీటర్ డయలుతో అమర్చబడియున్నది. ఇది భయంకరధ్వనిని, రవ్వలను వెడలించి, దొంగలను, ఘాతుక మృగములను తరిమివేయును. సాటిలేని ఆత్మరక్షకసాధనము.

గుళ్లతో వెల నెం. 2222 రు. 6-0, 3333, రు. 7-13-0, 4444 రు. 8-12 0 ఆడనపు గుళ్ళ 4 డజన్లు రు. 5/- తోలుబెల్టు రు. 5/- లూబ్రికేటింగు ఆయిల్‌బుడ్డి 1 కి రు. 1-4-0.

UNITED TRADERS,
P. B. No. 243 Cawnpore.

కుష్ఠు బొల్లి, సెగ, సవాయి, మొదలైన సకల మేహములకు గ్యారంటీ చికిత్స! క్రొత్తగా అద్భుతమైనదిగా మా పెద్ద తెలుగు క్యాటలాగు 10 భాషలలో క్యాటలాగుకు, యోగ్యతాపత్రములు ఉచితము.

రెడ్డి & కో., (రిజిస్టర్డ్)
గోపాలపురం. తణుకు
తూ. గోదావరి

"కంట్రోళ్లు, రేషనింగు ఇప్పట్లో ఎత్తివేసేది లేదు"

పత్రికాప్రతినిధుల సమావేశంలో మద్రాస్ పరిశ్రమల శాఖామాత్యుని ప్రకటన

వస్త్ర కంట్రోలు, పంపకం, ఉత్పత్తి విచారణకు ఒకసంఘ నియామకం

బొంబాయిరాష్ట్ర తాత్కాలిక గవర్నరుగా నియమితులైన సర్ కొండా రామమూర్తిగారు గత సోమవారంనాడు బొంబాయి ప్రభుత్వ భవనానికి వచ్చినప్పుడు తీసిన చిత్రం.

కంట్రోళ్ల విచారణసంఘం

వస్త్రనేకరణ, పంపకం, కంట్రోళ్లు ఎల్లా పనిచేస్తున్నదీ, చేనేత మజూరీ ఎల్లా ఇస్తున్నదీ ఇవన్నియు విచారించుటకు పంపకం సులభంచెయ్యడానికి మా మంత్రివర్గమువారు ఒక చిన్న విచారణసంఘాన్ని నియమించుచున్నారని మంత్రిగారు తెలిపిరి. ఇప్పుడు ఆఫీసుకు వెళ్లే గుమాస్తాకీ పొలంలో పనిచేసే గుమాస్తాకు ఒకే రేషను ఇస్తున్నందుకు కొందరు ఆక్షేపిస్తున్నారు. జనసామాన్యానికి, సంస్కారపరులకు వేర్వేరుతరహాల రేషను ఉండవలెనాఅన్న విషయాన్ని గూడా ఈసంఘంవారు విచారించగలరు. దేశావసరాలనుబట్టి జెలుచిస్తాన్‌లో ఎక్కువ బట్టను ఇచ్చారు. అదేవిధంగా గుమాస్తాకు, రైతుకు ఎంతఉండాలీఅన్నది విచారణీయాంశమనిరి.

ఈ సంఘంలో 7 గురు సభ్యులు ఉందురు.

శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు అంగీకరించినచో అధ్యక్షులుగా నియమింపబడవచ్చును.

పశ్చిమజావాలో డచ్చి సైన్యాల కుతంత్రం

బటేవియా, మే 26: పశ్చిమజావాలో విప్లవకారుల చర్యలకు డచ్చి సైన్యాల నిలవరింపే కారణమనీ, ఇండోనీషియాను డచ్చిసైన్యాల అనుగ్రహానికి వదలరాదనే తమ అభ్యంతరాలు నిరూపించబడినవనీ, ఇండోనీషియా ప్రధాని డా॥ సుతాన్ షరీర్ నేడు ప్రకటించాడు.

బుటెంజార్గ్ ప్రాంతంలో రిపబ్లికన్ ప్రభుత్వాన్ని సుస్థిరంచేసుకునే అవకాశం లభించడంలేదని షరీర్ అంటున్నాడు. వింగ్గాటి సంధిని అమలు పరచాలంటే వెంటనే డచ్చిసైన్యాలలో చాలభాగాన్ని ఇండోనీషియానుండితొలగించాలన్నాడు.

ఇండోనీషియన్ సర్వసైన్యాధికారి రిపబ్లికన్ సైన్యాలను సంసిద్ధంగా ఉండవలసిందని ఉత్తరువులిచ్చి, రిపబ్లికన్ సైన్యాలకు సర్వవిధాలా తోడ్పడవలసిందని ప్రజలకు విజ్ఞప్తి చేశాడు.

బటేవియా దిక్కుగా విప్లవకారుల పురోగమనం

ఇండోనీషియన్ రిపబ్లిక్ ప్రభుత్వం నుంచి పశ్చిమజావాను విడగొట్టి స్వతంత్ర రాజ్యం స్థాపించేయత్నంలో విప్లవకారులు మరొకడుగు ముందుకు వేశారు. బటేవియా నగరసమీపంలోని మిస్టర్ కార్నీలియస్ స్టేషన్‌కు బుటెంజార్గ్ స్టేషన్‌కూ మధ్యనున్న ఎనిమిది రైల్వేస్టేషన్లనూ వారు వశపర్చుకొన్నారు. బుటెంజార్గ్ శుక్రవారంనాడే వారి సొంతమయింది. పై స్టేషన్లన్నింటినీ విప్లవకారులు రక్షణ నిమిత్తం డచ్చిసైన్యాల కొప్పగించారు. ఈ విజయ వార్తలన్నీ సండానీస్ ప్రధాని అని చెప్పుకొనే డా॥ ఆర్ కోస్టమో వార్తల ఆధారంపై డచ్చి ప్రచారశాఖ ప్రచురించినవి. గత మే 4 వ తేదీని డా॥ కోస్టమో యుద్ధానికిపూర్వం డచ్చివారి ఆధీనంలోఉన్న బ్రియాంగర్, చెర్బన్, బుటెంజార్గు, బాంటం ప్రాంతాలలోని 12 మిలియన్ల ప్రజలనూచేర్చి స్వతంత్రరాజ్యం స్థాపించగలనని ప్రకటించాడు.

రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి

ప్లానింగ్‌కమిటీ నియామకం

చెన్నపురి, మే 27: చెన్న రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి నిమిత్తం దీర్ఘకాలిక, స్వల్పకాలిక ప్రణాళికలు తయారుచేయుటకుగాను మద్రాసు ప్రభుత్వం శ్రీ యస్. పార్థసారథిగారి అధ్యక్షతన ఒక విచారణసంఘాన్ని స్థాపించింది. డా॥ బి. వి. నారాయణస్వామి నాయుడు కొ సంజీవిరెడ్డి, యం. పళ్లంరాజు, ఎ. మ్యూల్ ఆరాన్, ఆర్. నూర్యనారాయణరావు, పి. యస్. కుమారస్వామిరాజా, మహమ్మద్ ఇస్మాయిల్ గార్లను సభ్యులుగా నియమించిరి.

డెవలప్‌మెంటు డిపార్టుమెంటు అండర్ సెక్రటరీ సంఘం కార్యదర్శిగా వుంటారు.

ఈ సంఘం రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి నిమిత్తం ఎనిమిది సూత్రములను దృష్టిలో వుంచుకొని దీర్ఘకాలిక స్వల్పకాలిక ప్రణాళికలను తయారుచేయగలదు. తాత్కాలిక ప్రణాళికలను ఆయా పరిశ్రమలకు సంబంధించిన వానిని విచారణకాగానే వెంటనే ప్రభుత్వానికి నివేదించగలదు,

తుదినివేదికను 3 మాసాలలో నివేదించాలి.

మద్రాసు రాష్ట్రంలో ఎట్టి పరిశ్రమ అభివృద్ధికి అవకాశమున్నదో రాష్ట్రంలోని మిడిసంపద యావత్తునూ ఎట్లు వినియోగ పర్చుకొనవలెనో ఏయే పరిశ్రమలలో ఎట్టి ఇతర వస్తుసామగ్రి ఉత్పత్తి కాగలదో (బైప్రోడక్ట్స్) రాష్ట్రంలో ఎంత విద్యుచ్ఛక్తి లభ్యమౌతోందిరవాణా సౌకర్యాలెంతవరకూ సౌకర్యంగాఉన్నవి, కార్మిక బలం ఎంత లభ్యంకాగలదు మొదలైన విషయాలను దృష్టిలోపెట్టుకొని, ఆయా పరిశ్రమలస్థితిగతులను అభివృద్ధి అవకాశములను లేక ఎట్టి నూతనపరిశ్రమలను స్థాపించుటకు పిలున్నదీ మొదలైన విషయాలను విచారణసంఘం పరిశీలించగలదు.

ఏయేపరిశ్రమలకు ప్రభుత్వ ఆర్థికసహాయం ఎంతెంత అవసరం, అట్టిసహాయం నిమిత్తం ఎట్టియంత్రాన్ని శాసనంద్వారాగాని, ఇతరత్రాగాని నిర్మించాలి అనేవిషయాన్నికూడా పరిశీలించగలరు.

ఇంకా ఈ క్రింది వివరాలనుకూడా పరిశీలించి నివేదించగలరు: ఏ పరిశ్రమలను ప్రభుత్వం నడపవలెను, లేక స్థాపించవలెను, ఏ పరిశ్రమల నిర్వహణలో ప్రభుత్వజోక్యంలేక సహాయం యెంతవరకూ ఉండవలెను. దేనిని పూర్తిగా ప్రభుత్వ జోక్యంలేకుండా పారిశ్రామిక వేత్తలకు విడువవచ్చును.

పరిశ్రమలను ప్రభుత్వ సహాయానికి సంబంధించిన ప్రస్తుత చట్టం పూర్తిగా రద్దుకావలెనా, లేక సవరణలు చేయవలెనా? అయిన యెట్టి సవరణలు చేయవలెను.

ఏ పరిశ్రమలలో ఉత్పత్తిని పరిమితం చేయవలెను. లేనిచో అవసరంలేదు. ప్రస్తుతం పరిశ్రమల నిర్వహణ విధానం బాగున్నదా? లేక ఏ విషయాలలో మార్పులు జరగవలెను.

పరిశ్రమల లాభాలలో కార్మికులకు భాగముండవలెనా లేదా? ఉండివలసిన ఎంత భాగముండవలెను. కార్మికులనియామకం మొదలైన విషయాలలో వారి క్షేమంనిమిత్తం పరిశ్రమలపై ఎట్టి మరతులైనా విధింపవలెనా, పరిశ్రమల అభివృద్ధి నిమిత్తం సహాయంగా సమీకరణ సంస్థ దేనినైనా ఏర్పాటుచేయవచ్చునా?

ఈ విషయసేకరణలో విచారణసంఘం పరిశ్రమలతో సంబంధించిన వారందరి అభిప్రాయాలనూ తెలుసుకొనగలదు.

ప్రజాప్రతినిధి పరిషత్తు

ఉపసంఘ సభ్యుల నియామకం

న్యూఢిల్లీ, మే 26: ధూమానియమ రాజ్యాంగ సూత్రముల విషయమై నివేదిక నంపుటకును, ఆదర్శప్రాయమగు రాష్ట్రీయ రాజ్యాంగ సూత్రముల విషయమై నివేదిక నంపుటకును నియమింపబడిన కమిటీలకు ఈ క్రిందివారు నియమింపబడినని ప్రజాప్రతినిధి పరిషత్ కార్యాలయ ప్రకటన తెలుపుచున్నది.

యూనియన్, రాజ్యాంగ కమిటీ: శ్రీ పి. గోవిందమేనన్, ఈసంఘములో మరిద్దరిని చేరిమిలాను నామినేటుచేయుదురు.

రాష్ట్రీయ రాజ్యాంగోపసంఘము: ఆచార్య కృపాలానీ, శ్రీ శంకరరావు దేవు, ఆర్. ఆర్. దివాకర్, ఎస్. నాగప్ప గారలు. అ. ప్రె.

వచ్చేవారం నరేంద్రమండలి కమిటీల సమావేశం

న్యూఢిల్లీ, మే 26: రాజప్రతినిధి లార్డ్ మౌంటుబాటెన్ భారత రాజకీయ నాయకులకు నివేదించనున్న ప్రతిపాదనలను పురస్కరించుకొని సంస్థానాల రాజ్యాంగ పరిస్థితిపై చర్చలు జరపడానికి నరేంద్రమండలి వివిధసంఘాలు వచ్చేవారం ఢిల్లీలో సమావేశపరంపరలుజరుపనున్నవి.

రచనాసంఘం జూను 1వ తేదీన సమావేశమౌతుంది. రాయబారాలసంఘంజూన్ 2 వ తేదీన రాజ్యాంగకమిటీ జూన్ 3వ, స్థాయిసంఘం జూ 4 న సమావేశమౌతవి.

మలబారు, కోయంబత్తూరులలో బియ్యం రేషను

చెన్నపురి, మే 27: మలబారు కోయంబత్తూరు జిల్లాలలో ప్రస్తుతం ఇస్తున్న 8 ఔన్సుల బియ్యంరేషను జూన్ 8 వ తేదీ నుంచి 10 ఔన్సులకు హెచ్చించు అవకాశం ఉందని నేడు మద్రాసు ప్రభుత్వం ప్రకటించింది.

ప్రకృతికి సహాయము

ఒక్కొక్కపుడు ప్రకృతి గూడా శరీరమునకు ఆరోగ్యవంతమైన రక్తవాహినులను యివ్వలేక పోవచ్చును. చురుకులేని లివరు మాత్రమే అనారోగ్యమును కలుగజేయును. లివర్ జబ్బు లన్నింటిమీద ప్రత్యక్షముగా పనిచేయు టానిక్ లివగెన్ వల్ల అట్టి ప్రమాదమును తొలగించుకొనుడు.
Livergen.

మంచి క్షౌరము జిలెట్‌మీద ఆధారపడియుండును...



ఎందుచేతనంటే జిలెట్ బ్లేడ్లకు ఈక్రింది విశేషాంశములు కలవు.....

- మిక్కిలి పదునైన అంచులు: మీరు కొనుగోలుచేసే జిలెట్ బ్లేడ్లు మిక్కిలి పదునైనవి, నున్నటి, ఆహ్లాదకరమైన క్షౌరమునకు పాటిలేనివి.
- కర్కశమైన పరీక్ష: ప్రతి జిలెట్ బ్లేడును ఒకేమాదిరి నాణ్యమైనదై నిర్దుష్టమైన క్షౌరము నిచ్చునట్లు, తయారు చేయునపుడు అడుగడుగునకు పరీక్షింపబడినది.
- విశేష రక్షణము: ప్రతి జిలెట్ బ్లేడూ, తుప్పుపట్టకుండా జాగ్రత్త తీసుకొనబడినది. పదునైన అంచులు తేలికతో తాకబడకుండా పాడైపోకుండా ఉండుటకును అది కవరులో భద్రపరుపబడినది.

BLUE GILLETTE BLADES

నేడే ఒకబ్లూ జిలెట్ బ్లేడుల ప్యాకెట్టును కొనుడు.

వ్యాధి ముదిరి జీవితాశలేదను కున్నప్పుడు కూడా,పిల్ల ప్రాణం రక్షించబడవచ్చును.
జమ్మివారి
లివర్ క్యూర్
"కాంప్లికేటెడ్"
ముదిరిన లివరు స్ప్లీను వ్యాధులలో అమోఘముగా పనిచేయును
జమ్మి వెంకటరమణయ్య & సన్సు హోల్ సేలు మైలాపూరు మద్రాసు.

మీ రెయినాల్డ్స్ కలానికి శాస్త్రీయమైన సర్వీసు

ఎంజినీరింగ్ అభివృద్ధి పొందడంవల్ల చిన్నచిన్న మరుగ్గుళులు సుందరమైనవి. మీ రెయినాల్డ్స్ కలం సౌఖ్యంగా వ్రాయబోయినా, వ్రాయడం ఆగిపోయినా, దాని బాల్ - పాయింట్ దెబ్బతిని ఉండవచ్చు. లేక, గాలిలో, కాగితంలో వున్న సూక్ష్మకణువులు పాయింటులో ప్రవేశించి, సిరా ప్రవహించకుండా అటుకపరచి ఉండవచ్చు. అట్టివో కలాన్ని తెచ్చి మా కివ్వండి. లేక, తిరుగుటపా నిమిత్తము రు 0-6-0 తో సహా కలాన్ని మాకు అందజేస్తే క్రొత్త పాయింట్ వేసి, సిరా సక్రమముగా ప్రవహించేలాగ బాగుచేస్తాము.

ఈ సహాయం ఉచితం

అయితే, ప్రిన్సిపల్ పెన్ - డీలర్స్‌వద్ద లేక రాలీ బ్రదర్స్ లిమిటెడ్, సోల్ ఏజెన్సీస్‌వద్ద సర్వీసు-అగ్రిమెంటుకు సంబంధించిన అధికారపూర్వకమైన పత్రము దాఖలుచేయాలి.

ప్రాతినిధ్యములేని ప్రాంతాలలో సోల్ డిస్ట్రిబ్యూటర్ షిప్పు ఈ క్రింది విలాసానికి వ్రాయండి:

రాలీ బ్రదర్స్ లిమిటెడ్
"జేక్ హౌస్" మద్రాసు.

కుష్ఠు బొల్లి
మళ్ళీరోగాదుండు మావద్ద గ్యారంటీ చికిత్సపొందుడు వివరములకు: యస్. సుబ్బారెడ్డి అండ్ కో., గోపాలపురం, తూర్పుగోదావరి (Via) తణుకు. M. S. M

విడువని "అశక్తత" ప్రకృతియొక్క అపాయ చిహ్నము!

ఒక రోజంతయు పని చేసినతరువాత అలసిపోవుట సహజమైనదే. అయితే ఎల్లప్పుడు అలసి నిర్బలులగుట సహజమైనదిగాదు.

రాత్రియంతయు పూర్తిగా విశ్రాంతి తీసుకొన్నప్పటికి అలసటతో లేచుటచూడ మీరు వ్యయపరచినంత వేగముగా చైతన్యమును తిరిగిచే కూర్చుటలేదని నిస్సందేహముగా సూచించుచున్నది.

మనము భుజించు ఆహారమునుండి చైతన్యము వచ్చుచున్నది. మనకు ఆరోగ్యము, చైతన్యము చేకూరుటకు దానిలో సత్తువ నిచ్చు పదార్థములతగు పరిమాణములో నుండవలెను.



మనము సాధారణముగా రిసు ఆహారము ఎక్కువగా నున్నప్పటికి దానిలో సత్తువ నిచ్చు వస్తువులుతగు పరిమాణములో తరుగుగాలేవు. కావున చైతన్యము పూర్తిగా తిరిగి చేకూరుట లేదు.

డాక్టరు చెప్పునదేమన:



అశక్తతను జయించి చైతన్యమును సమృద్ధిగా చేకూర్చుటకు ప్రతి ఉదయము నిదురనుండి లేవగానే ఒక కప్పు హార్లిక్స్‌ను సేవించుడు.

హార్లిక్స్ ఎట్టి ఆహారము:— గోధుమ, మాల్టెడ్ బార్లి, పిటలోని సత్తువనిచ్చు పదార్థములు రిసీ మీగడగల శుద్ధమైన ఆవుపాలలో కలిపి హార్లిక్స్ తయారు చేయబడినది. ఇది జీవాభివృద్ధికి, చైతన్యమును చేకూర్చుటకు కావలసిన ఆహార పదార్థములు రిసుమైన సత్తువనిచ్చు పరిమాణములో కలుపబడిన సంపూర్ణ ఆహారము. ఇది కండకు కంద శక్తికరమైనది.

సరియైన పిల్లల కొరకు రూ.3-6 శ్రేష్ఠపు పనులు చేయు.

హార్లిక్స్ క్రమతప్పకుండ సేవించిన మీచైతన్యమును వృద్ధిపరచును

H 711

Copyright: Horlicks Ltd.

Away with INSECTS

Use INSECT REPELLENT THE FAMOUS WARTIME INVENTION NOW IN THE SERVICE OF PEACE

MADE & BOTTLED IN U.S.A.

MERCANTILE SYNDICATE
2, RAJA WOODMUNT ST.
CALCUTTA.

Distributors wanted in unrepresented areas in INDIA, BURMA & CEYLON

Send this coupon today. Not more than two sample bottles will be supplied to any single applicant.

Without obligation, send me one/two sample bottle(s) of American Insect Repellents. I enclose As. 13/8 i.e. in stamps to cover postal and packing charges.

Name ——
Address ——

ప్రకటన.

నా కుమారుడు పి. నరసింహమూర్తి ఈనెల 18-వ తేదీన మద్రాసు ప్యాసెంజరులో కాకినాడనుంచి బయలు వస్తుండగా, నిజవరోలు - ఏలూరు స్టేషనులమధ్య నాని సూటుకేసు పోయింది. ఆ పెట్టెలో నా వాడు చదువుతున్న మెకానికల్ ఇంజనీరింగు క్లాసు పుస్తకాలున్నాయి. ఆ పెట్టె ఆచోకీ తెలిసినవారెవరైనా దయవుంచి ఈదిగువ అడ్రసుకు తెలియపరిస్తే కృతజ్ఞుడనై యుండుటే గాక కొంత బహుమానము కూడా ఇవ్వగలవాడను.

పెయ్యేటి కోదండరామయ్య,
ముదినేపల్లి, (వయా) గుడ్లవల్లేరు,
కృష్ణా జిల్లా.

భరతనాట్య, మణిపూర్, కథక్, సినీనూ డ్యాన్సుల నెల్లరు తమంతతామే తమ ఇంట నేర్చ గల పోస్టు కోర్సులకు—గన్ధర్వ మహాల్, విజయనగరము.

డి. డి. టి.
వెంట్రుకల లోషన్‌తో
ఒక్కసారి...
వెంట్రుకలను కడిగిన పేను, అప్పుడే గుడ్డనుండి వెలువడిన పేను పీటిని నాశనపరచి మరి మూడు నెలలవరకు పీటి బాధ లేకుండ జేయును.

మద్రాసు రెసిడెన్సీ రిజిస్ట్రేషన్ ఏజంట్లు:
దాదా అండ్ కంపెనీ,
8గ, సైదాపేట్ యప్పనాయక్ వీధి,
టి. మద్రాస్

కావలెను

మద్రాస్ పట్టణమున

ఆంగ్లము అరవము మాట్లాడగల్గి, ఆంధ్రుడు జె. డబ్ల్యు. డిపాస్ ట్రైపానాక్ సేల్సుమన్ పనికి కావలయును. నుంచి వేతన మొసగబడును. మద్రాసు నివాసులు మాత్రమే దరఖాస్తులు వారలయోగ్యతలతో 15-6-47 తేదీకి మించకుండ యీ అడ్రసుకు పంపవలయును.

వి. యస్. నారాయణ సన్సు,
H. O కాకినాడ,
తూర్పుగోదావరిజిల్లా.

సూపర్‌గోదావరిజిల్లా రెడీమేడ్ డ్రస్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్, ఆఫీసు: 7/181 ఫోర్టుగేటు, రాజమండ్రి.

ప్రకటన

ఈ జిల్లాలో 1943 వ సంవత్సరం నుండి గాని, అంతకిదంవండిగాని, రెడీమేడ్ దుస్తులు తయారుచేయువారందరును, 31-5-47 తేదీ లోగా పై అసోసియేషన్‌లో సభ్యులుగా చేరుటకు, దరఖాస్తులు పంపగోరుచున్నాను. దరఖాస్తు ఫారములు, పై ఆఫీసునందు, పొందవచ్చును. పోస్టు ద్వారా పంపగోరువారు, అణాన్నర పోస్టు బిళ్లను పంపవలెను.

చివుకుల వాసుదేవశాస్త్రి,
గౌ॥ కార్యదర్శి.
19-5-47, రాజమండ్రి.

రాళ్లు అమర్చిన లివరు రిస్టు వాచీలు

ప్రతివాచీ స్విస్ తయారు. లివరు మెషీను. రాళ్లతో అమర్చబడి 5 ఏండ్లు గ్యారంటీ. క్రోమియం కేసు రౌండ్ రు. 25/- స్క్వేర్ రు. 30/- బెస్ట్ రు. 33/- రక్టాంగ్యులర్ రు. 45/- రోల్డుగోల్డు పదేళ్లు గ్యారంటీ రు. 60/- బెస్ట్ రు. 65/- 15 రాళ్లు క్రోమియం కేసు, రక్టాంగ్యులర్ రు. 70/- 15 రాళ్లు రోల్డు గోల్డు, రక్టాంగులర్ రు. 85/- బెస్ట్ రు. 90/- స్త్రీల సైజు క్రోమియం కేసు రు. 55/- రోల్డు గోల్డు రు. 70/- 15 రాళ్లు క్రోమియం కేసు రు. 95/- రోల్డుగోల్డు రు. 110/- పోస్టేజి 12 అణాలు.

బాబులు ఇంగ్లీషులో వ్రాయండి.

PARAGON WATCH COY.,
P. Box. 11419, Calcutta. (A. P.)

కుష్ఠు బాధ

వర్గీయ మేహవ్రణములు, పెగ, పవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స: కాళ్లలోగాని ఉచితం. వి.వి. రెడ్డి ప్రాక్టిషనరు, వి. రెడ్డి అండ్ కో. (రిజిస్టర్డు) పోలాంపురం, తూర్పుగోదావరిజిల్లా.

ఆటోమాటిక్ ఆరుగుళ్ల పిస్టల్



దొంగలను భయపెట్టడానికి చాలా సహాయకారి. ప్రేల్చినప్పుడు మంట, పొగ వచ్చును. నిజమైన తుపాకీ లాగే కనిపిస్తుంది. సైజు 7" × 4". తూకము 15 ఔన్సులు. ఖరీదు రు. 6/- ఒక దానితో రజను గుళ్లు (ఆలారం డిస్కు) ఉచితము. అదనంగా రజను 1-కి రు. 2/- స్పెషల్ సిల్వర్ ఆస్సిడైజ్డు నెం. 666 రు. 8/8/- పోస్టేజి, ప్యాకింగు రు. 1/2/- అదనము. ప్రతి ఆర్డరుతోను ఒక రివాల్వర్ ఆయిల్ సీసా ఉచితము. ఇంగ్లీషులో వ్రాయండి.

నచ్చకపోతే సొమ్ము వాపసు.

AMERICAN TRADING CO., (A. P. M.) JULLUNDUR CITY.

పట్టణ వార్తలు

రొట్టె రేషనులో తగ్గింపు

మదరాసు, మే 26: రేషను 12 ఔన్సులనుండి 10 ఔన్సులకు తగ్గించిన కారణమున యికనుండి అనగా మే 25 వ తేదీ నుండి రొట్టెయొక్క యూనిటు 6 ఔన్సులకు నిర్ణయించియున్నారు. ఈ 6 ఔన్సులలో పై 4½ ఔన్సులు మైదాతో తయారు కావలెనని కూడ 2 యూనిట్లకు ½ పౌను కొత్త యివ్వవలసి యుండునని తీర్మానము చేయబడెను. వాటి స్థానము లా కోటాలు నిర్ణయించవలెనని కోరబడినది.

చెన్నపురి రజక యువజన సంఘం

చెన్నపురి, మే 26: చెన్నపురి రజక యువజన సంఘం నిన్న సాయంకాలం జగన్నాథపురం శాఖాభవనాలలో దివాన్ బహదూరు వి. భాష్యంఅయ్యంగార్ అధ్యక్షతక్రింద సమావేశమై, పలు తీర్మానములనే పిలుపబడుచున్న తీర్మానములు లందరికీ ఇవ్వవలెనని, పంచాయతీ, విద్యాలయాలు, ప్రజలు రజకులనే నామం వాడవలెనని కోరుచూ తీర్మానించిరి. చెన్నపురిలోనూ దగ్గిరగానే పట్టణాలలోనూ బస్తీలలోనూ శాఖాభవనాలను స్థానికసంస్థలు ఏర్పాటుచేయవలెనని కోరినారు.

కృష్ణాజిల్లా నిమ్నజాతి సమితి

చెన్నపురి, మే 27: కృష్ణాజిల్లా నిమ్నజాతి సమితి సాధారణ సమావేశం బెజవాడలో మే 28, 29 తేదీలలో శ్రీ యస్. శివశాస్త్రి గారి అధ్యక్షతక్రింద జరుగును.

తపాలా తంతి ఉద్యోగులసంఘ తీర్మానం

చెన్నపురి. మే 27: తపాలా తంతి శాఖ ఎకౌంటెంట్ జనరల్ ఆఫీసులోని నాన్‌గెజిటెడ్ ఉద్యోగులు తమ కార్యాలయంలో నిన్నమధ్యాహ్నం సమావేశమై కేంద్రప్రభుత్వ వేతన నిర్ణయసంఘ నివేదిక పట్ల తమ అసమ్మతి నాచించుచూ, తమ గ్రేడులు సెలెక్షనుటకుగాను ఇండియన్ ఆడిట్ అండ్ ఎకౌంట్స్ ఎసోసియేషన్ కార్యవర్గం నిర్ణయించు చర్యతీసుకోగలందులకు తీర్మానించిరి.

మద్రాసు సెక్రటేరియట్ ఉద్యోగులు

చెన్నపురి, మే 27: మద్రాసు సెక్రటేరియట్ నాన్‌గెజిటెడ్ ఉద్యోగులు మే 23 వ తేదీని సమావేశమై తమ వేతనములను కేంద్రప్రభుత్వ వేతన నిర్ణయసంఘ నివేదికలోని వేతనములతో సమానంగా హెచ్చించవలెనని ప్రభుత్వమును కోరుతూ ఒక తీర్మానం చేసిరి.

దేశీయ వైద్యకళాశాల

చెన్నపురి, మే 26: ప్రస్తుతపు దేశీయ వైద్యపాఠశాలను 1947 జూలైనుంచి కళాశాలగా మార్చవలెనని మద్రాసు ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం పాఠశాలలో దేశీయ వైద్యవిద్య పొందుచున్న విద్యార్థులకోర్సు పూర్తిఅగుటకు ఏర్పాట్లు చేయబడును. ప్రస్తుతి పాఠశాలా విద్యార్థులు పొందుచున్న వేతన సౌకర్యములు, స్కాలర్‌షిప్పులు కళాశాల విద్యార్థులకు ఏర్పాటుచేయబడును.

మిలిటరీ గృహాల కొనుబడి

చెన్నపురి, మే 26: సేలం, పళని, పుళియంగుడి, పళవేరాలలో మిలిటరీ అధీనంలోనున్న గృహాలను కొనుటకు మద్రాసు మంత్రివర్గపు ఉపసంఘం నిన్న నిర్ణయించింది.

విదేశాలలో విద్యాభ్యాసానికి ప్రభుత్వాభ్యర్థులు

భారతప్రభుత్వం 1947-48 లో విదేశాలలో విద్యాభ్యాసం నిమిత్తం దక్షిణ దేశంనుంచి ఈ క్రింద అభ్యర్థులను పంపవచ్చునని సంక్షిప్త బోర్డు నిశ్చయించినది.

వ్యవసాయశాఖ: యం. అనంతస్వామిరావు, యం. గోపాల రామదాసు మీనన్, మురారి విజయసారథి.

పశుసంరక్షణశాఖ: (అనిమల్ హస్బెండ్రీ) కెరక పార్థసారథి, లంక వెంకటలక్ష్మి నారాయణశాస్త్రి.

ఎప్లైడ్ కెమిస్ట్రీ: యం. అబ్దుల్ వహీద్, రాజగోపాలన్, జయరామన్, టి. ఆర్ విశ్వనాథన్.

సిరమిక్స్ అండ్ గ్లాస్: [illegible] కృష్ణమూర్తి.

కాస్ట్ ఎకౌంటింగ్: లింగనుగొనిపల్లి చంద్రశేఖరరావు.

డయిరీ: యం. ఏ. కృష్ణస్వామి.

ఎక్యుకేషన్ (జనరల్): [illegible] సుధాకర్ యూసో, శ్రీమతి రాజమ్మాన్ పకిరుసాధిక్, శ్రీమతి [illegible], [illegible] రామశేషన్.

ఎడ్యుకేషన్ (టెక్నికల్): [illegible] కె. నరసింహన్, సయిద్ [illegible], [illegible] వి. కృష్ణమూర్తి.

ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్: [illegible] రాజగోపాల్, టి. వి. శ్రీనివాస్.

[illegible] శేషాద్రి-కె. [illegible]

[illegible]-[illegible]

మద్రాసు పరిశ్రమల డైరెక్టర్ యం. టి. రాజుగారు

పరిశ్రమల డైరెక్టరు

మదరాసు, మే 26: పరిశ్రమల డైరెక్టరుగా నియమితులైన శ్రీయుం. టి. రాజుగారు యీ దినం ఫనీలిగారినుండి బాధ్యతలు స్వీకరించారు.

పాఠశాలల మేనేజింగ్ కమిటీలు

విద్యాశాఖ నిబంధనల సవరణ

మదరాసు, మే 26: పాఠశాలల మేనేజింగ్ కమిటీలందు ప్రధానోపాధ్యాయులకు యితర ఉపాధ్యాయుల ప్రతినిధులకు ప్రాతినిధ్యం యిచ్చే విషయమై విద్యాశాఖనిబంధనలను సవరించవలెనని రాష్ట్రీయ విద్యాబోర్డుచేసిన సిఫార్సులను ప్రభుత్వంవారు అంగీకరించివారు. పై సిఫార్సులు అనుసరించి ప్రభుత్వంవారు యీ క్రింది సవరణలు చేస్తున్నారు.

సెకెండరీ స్కూళ్లు కార్యనిర్వాహక సంస్థలలో స్కూలు హెడ్‌మాస్టరుకు స్థానం ఉండును. మేనేజింగ్ కమిటీలు లేని పాఠశాలలలో ఒక సలహాసంఘము ఉండవలెను. ఆ సంఘమున స్కూలు ప్రధానోపాధ్యాయుడు, యితర ఉపాధ్యాయులచే ఎన్నుకొన్న ఒక ప్రతినిధి విద్యార్థుల పెద్దల ప్రతినిధి, విద్యాశాఖ ప్రతినిధి, పాఠశాల కార్యనిర్వాహకుల ప్రతినిధులిద్దరు, స్కూలు కరెస్పాండెంటు సభ్యులుగా నుందురు. బాలికా పాఠశాలలలో యిద్దరు ఉపాధ్యాయినులకు సభ్యత్వం యివ్వవలెను. ప్రతి స్కూలుకు ట్రేడ్ కౌన్సిలు అనేదికూడా ఉండవలెను. విద్యార్థుల క్రమశిక్షణము ప్రాథమికమైన, పెద్దలకు మన్నన విషయముల గూర్చి ప్రధానోపాధ్యాయునకు సలహా యివ్వటానికి ఆ కమిటీలకు అధికారముండును.

'దక్షిణాది ఆంధ్రులు మాతృభాషమరువరాదు'

రెడ్డిజనసమాజసభలో హోంమంత్రి సీతారామరెడ్డిగారి అభిభాషణ

చెన్నపురి. మే 26: "దక్షిణదేశంలో ఇంతమంది ఆంధ్రులను చూచినందుకు ఉప్పొంగుచున్నాను. మీరందరూ తిమిళ సోదరులతో కలసి మెలసి ఉంటున్నందుకు సంతోషమే. అయితే మీ మాతృభాషను మటుకు విస్మరించకుండా పెంపొందించుకోమని మనవిచేస్తున్నాను" అని మద్రాసు ప్రభుత్వ పరిశ్రమలమంత్రి హోలసూర్య సీతారామరెడ్డిగారు మధురజిల్లా రెడ్డిజనమహాసభ వారు వార్షికోత్సవ సందర్భమున వాడిపట్టిలో మాట్లాడుచూ చెప్పిరి.

ఆ తాలూకాలో 122 గ్రామములలో ఆంధ్రులు ఉన్నారనియు, వారికి మాతృభాషలో విద్యాసౌకర్యము లేకున్నదనియు, తాము రప్పించిన ఉపాధ్యాయులు జీతాలు లేకుండా వెళ్లిపోవుచున్నారనియు, కనుక ఉపాధ్యాయులను పంపించవలసినదనియూ విన్నవించిరి. వీరిమాట అనుసరించి ఆ విషయమై తమ్మిచేత ఒకవేళ అనుకూలత కల్పించుచున్నామనిరి.

మంత్రిగారు సావధానముగా ప్రత్యుత్తరమిచ్చి ఆంధ్రమహాసభల్లో గాని, తమ తరులవల్లగాని తగినంతమంది ఉపాధ్యాయుల పంపించు ఏర్పాటు చూడగలమనిరి. ఎస్. జయరామిరెడ్డి, ఎ. కె. ఎ. రామచంద్రారెడ్డి ఎం. ఎల్. సిలు మంత్రిగారికి స్వాగతమిచ్చిరి.

[illegible] రావు, జి. బుచ్చి రామశర్మ.

జియాలజీ—కె. [illegible], ఆర్. చిన్నతంబి, వి. [illegible] శ్రీనివాసరావు.

ఇరిగేషను అండ్ నావిగేషన్—[illegible] శర్మ.

[illegible]—[illegible] రిజ్వి, [illegible].

మెటలర్జీ—ఆర్. కృష్ణస్వామి.

మిలిటరీ సైన్సెస్—లాజ్జి అబ్దుల్ గాండర్.

మైనింగ్—[illegible] సుబ్రహ్మణ్యం.

రేడియో ఇంజనీరింగ్—[illegible].

[illegible] మదనగోపాలన్, రామకృష్ణ [illegible], రామచంద్ర [illegible], తెలిగ్రాఫ్ రసింహ్రనాథ్.

పెయింట్స్—హెచ్. ఆర్. కామత్.

[illegible]

[illegible]

డెంటానిక్

పండ్లకు మెరుగుపరచును, పండ్లకు ఎలుపుదనం, నోటికి శుభ్రపరచును, నోరు మంచి వాసనగా నుండును.

BENGAL CHEMICAL
Bombay

గర్భముతో నున్నప్పుడు సహాయము

పాలుముండ గర్భిణీ స్త్రీలు, విశేషమైన పదార్థములను ఆశిస్తారు, విరేచనబద్ధకము, పసరు, పండు పుచ్చుట అను అనేకబాధలు పడుదురు. వీటన్నింటికీకారణము గర్భములోని బిడ్డయొక్క అవసరములను బట్టి తల్లియొక్క శరీరములో కలుగు మార్పులే!

ఈ బాధల కన్నింటికిని ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియా (Phillip's milk of Magnesia) వాడవలసినదనిడాక్టర్లుగట్టిగా సూచనచేయుచున్నారు. ఈమందు కడుపులోనుండు వికారములను కలిగించుచున్న ఆమ్లము (Acid) కడుపులో అపాయకరమైన విషమును వాయువును (Gas) కలుగనీయకుండా అన్నివికారములను కట్టించివేయును.

ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియా పాలు మెల్లగా కడుపు పరియైన స్థితిలో తేట్టుగా తేకుండా విరేచనములను కలిగించుచుండును. తీర్ణకోశమును చక్కబరచి పరిస్థితిని బాగుపరచగలదు. పండ్లు తోమేటప్పుడు పుక్కిలించినట్లే నోటిలోనుండి పండ్లను శుభ్రపరచుచున్న ఆమ్లమును తక్షణమే పరిచును. ఫిలిప్సు ఏవిధమైన అపాయము ఆలస్యము లేకుండా పిడ్డయొక్కయు తల్లియొక్కయు ఆరోగ్యమును కాపాడును.

అన్ని మందుకాణములలోను కెమిస్టులవద్దను 4 ఔన్సుల సీసాలలోను 12 ఔన్సుల సీసాలలోను దొరకగలదు. మంచి వాసనగల మూత్రబంధకాలు కొరుకునప్పుడు ముఖ్యముగా గర్భిణీస్త్రీలకు యెక్కువ ఉపయోగము. కోరితో పేగుకాలాలు పరిగిపోయి విరేచనములను కట్టించును. V-33.

పరిశుభ్రము, ఆరోగ్యకరము, సౌందర్యవంతము



మద్రాసు రాజధానికి చీఫ్ ఏజెంట్లు: మెసర్సు ఎస్. ఏ. రామస్వామి అండు బ్రదర్సు, బొంబాయి మ్యూచ్యుయల్ బిల్డింగు, 378, సైదాపేట బజారు రోడ్డు, మద్రాసు.
మైసూరు, కూర్గులకు: ఇనస్పెక్టర్ ఆఫీసు, బొంబాయి మ్యూచ్యుయల్ లైఫ్ అస్యూరెన్సు సొసైటీ లిమిటెడ్, 172-173, నరసింహరాజు రోడ్డు, బెంగుళూరు సిటీ.

పయొనీర్ పెయింట్ అండ్ అల్లైడ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్

మేనేజింగ్ ఏజంట్లు:
కె. వేమనరెడ్డి అండ్ కో.,
5/22, బ్రాడ్వే, మదరాసు 1.

వారు వారి డిస్ట్రిబ్యూటర్లుగా ఈ క్రింద వారిని నియమించినిమని తెలుపుటకు సంతసించుచున్నారు.

మెసర్సు జొన్నలగడ్డ భాస్కరరావు అండ్ కంపెనీ, బెజవాడ.
కృష్ణా, గుంటూరుజిల్లాలకు

మెసర్సు శ్రీరామకృష్ణా ఏజన్సీస్, రాజమండ్రి.
తూర్పుగోదావరిజిల్లా

వారి ప్రొడక్టులు
ఓడమార్కు పెయింట్లు, వార్నిషులు, ఫ్లోరు, హంస, జండామార్కు ఫినైలు, జండామార్కు రంగులు, రాగిణి సిరాలు వగైరా.

BINNY & Co. (MADRAS) LTD.



ప్రజలకోరికకన్న తక్కువగా అమ్ముచున్నాము.

నాణెమైన తయారీవులు స్వతహా ప్రకటన యగునని నేనెల్లప్పుడు తలచెదను. అయితే మార్కెట్ మార్కు సంపాదించిన కీర్తి ఆ మార్కుయొక్క ప్రకటనకూడ విస్తరమైనదని మేము జ్ఞాపకముంచుకొనవలెను. మేము ఇప్పటికీ గుడ్డలు తయారుచేయుచున్నామనియు సాధ్యమైనంత త్వరలో కావలసినంతకన్న ఎక్కువగా పై చేయగలమను నమ్మక మాగిరాశి వారులకు పుట్టించుటకు ప్రకటించుచున్నాము.

ఉలన్: ఆల్ ఉల్ సూపర్ ఫ్లాంనెల్సు—గ్రాబరీస్—కర్టలు—ట్వీడ్లు పైక్ ఉల్లు మరియు యూనియన్ క్లాత్స్.

దూది గుడ్డలు: పిల్లల కర్టెనులు—పైక్ అండ్ ఫ్లాట్—బెడ్ షీట్లు—టర్కీ టవల్స్ వర్టెనులు—లేడీ లాంగ్ క్లాత్ మరియు రంగులు లాంగ్ క్లాత్—ఎంబ్రాయిడరీ కాటన్లు—ఎమ్బ్రాయిడరీ—డ్రిల్లులు ట్వీల్లు వగైరా.

సిల్కు: 44/45 అంగుళముల వెడల్పుగల [illegible] రంగుల సిల్కులు.

తయారించువారు: ది బెంగళూరు వూలన్, కాటన్ & సిల్క్ మిల్స్ కంపెనీ లిమిటెడ్.

మేనేజింగ్ కార్యదర్శులు మరియు కోశాధ్యక్షులు:
బిన్ని అండ్ కంపెనీ
(మదరాసు) లిమిటెడ్.

"గొర్రె మార్కు" [illegible]

Edited, Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, G. T., Madras.